# ప్రజాపక్షం
## జిల్లా అనుబంధం
హన్మకొండ, వరంగల్, జనగాం, మహబూబాబాద్, భూపాలపల్లి, ములుగు
మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట

శుక్రవారం | 05 డిసెంబరు, 2025 | పేజీలు : 08


## అక్రమ కేసులు ఎత్తి వేయాలి

సిపిఐ మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ అజయ్ సారధి రెడ్డి


2 లో

స్థానిక సంస్థలకు ఎన్నికల దృష్ట్యా కట్టుదిట్టంగా

# చెక్ పోస్ట్‌ల నిర్వహణ

అంతర్ రాష్ట్ర చెక్ పోస్ట్‌లు సమస్యాత్మీక పోలింగ్ కేంద్రాలను సందర్శన

నారాయణ ఖేడ్ డిఎస్‌పి వెంకట్‌రెడ్డి





**ప్రజాపక్షం /సంగారెడ్డి** : స్థానిక సంస్థలకు ఎన్నికల దృష్ట్యా కట్టుదిట్టంగా చెక్ పోస్ట్ ల నిర్వహణ ,అంతర్ రాష్ట్ర చెక్ పోస్ట్‌లను సమస్యాత్మిక పోలింగ్ కేంద్రాలను సందర్శన సందర్భంగా నారాయణ ఖేడ్ డిఎస్పీ వెంకట్‌రెడ్డి తరువాయి 2లో


2 లో

## ములుగు జిల్లా న్యాయమూర్తిని కలిసిన జిల్లా ఎస్‌పి

బిఆర్‌ఎస్ పాలనలో హుస్నాబాద్‌ను

# అభివృద్ధిపథంలో నడిపించాం

హుస్నాబాద్ నియోజకవర్గంలో 2014 నుండి 2023వరకు ,5649కోట్లు పెట్టాం

నిర్మాణాలు మావి ప్రారంభోత్సవాలు మీవి, మంత్రిగా మీరు తెచ్చింది ఎంత

హుస్నాబాద్ మాజీ ఎమ్మెల్యే సతీష్‌బాబు




**ప్రజాపక్షం / హుస్నాబాద్:** తెలంగాణ రాష్ట్రం సాధించాక బిఅర్ ఎస్ ప్రభుత్వం కె సీ అర్ నాయకత్వంలో ఎడారిగా ఉన్న హుస్నాబాద్ నియోజకవర్గం అభివృద్ధికి మరిము సంక్షేమానికి 5649 కోట్ల నిధుల కేటాయించి ఎక్కడ కూడ రాజీ పడకుండ అభివృద్ధి చేశామని మాజీ ఎమ్మెల్యే ఓడితెల సతీష్‌బాబు పేర్కోన్నారు. బుధవారం హుస్నాబాద్‌లో తన వ్యక్తిగత క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమవేశంలో సతీష్‌బాబు మాట్లాడుతూ రాష్ట్రంలో ఎన్నిక కోడ్ అమలులోన్న వాటికి విస్మరించి నిబందనలకు తిలోదాకాలు ఇచ్చి రాష్ట్రంలో రాబోవు స్థానిక ఎన్నికల్లో ఓడిపోతామని భయపడి కాంగ్రేస్ పార్టీ ప్రజాపాలన విజయోత్సవ సభ లు నిర్వహించి ఓట్లు అడ్కుకోవడానికి ఏర్పాటు చేసే సభలతో ప్రజలు నమ్మరని ,ముఖ్య మంత్రి రేవంతు రెడ్డి మరియు మంత్రి పొన్నం ప్రభాకర్‌గారు గౌరవెల్లి ప్రాజెక్టును విస్మరించారని అరోపించడం అర్థరహితమని పేర్కోన్నారు. వైస్ అర్ ముఖ్యమంత్రిగా ఉన్నపుడు కేవలం 1.4 టి ఎం సిల సామర్థ్యంలో గౌరవెల్లి ప్రాజెక్టుకు తట్టెడు మట్టితీయని కాంగ్రేస్ నాయకుల నేడు 1. 8 టి ఎం సి ల సామార్థ్యంతో నియోజకవర్గం అంతటికి నీరు అందించే అలోచనతో కే సీ అర్ పెద్దప్రాజెక్టు నిర్మాణం చేపట్టి 99 శాతం పూర్తిచేస్తే వాటిని తమ నాయకులతో కోర్టుల్లో కేసులు వేయించి పనులను అపింది ప్రజలకు తెలసని, వారి రావలసిన డబ్బులు కోర్టులో జమచేసినట్లు తెలిపారు. నేను హుస్నాబాద్ ఎమ్మెల్యేగా గెలిస్తే 3నెలల్లో గౌరవెల్లి పూర్తి చేసి సాగు అందిస్తాయని గోప్పు చెప్పిన మంత్రి పొన్నం ప్రభాకర్‌ఎందుకు పూర్తి చేయలేదని నిలదీశారు. మా పాలనలో నియోజకవర్గంలో కోట్లాది రూపాయాలో చేపట్టిన అనేక అభివృద్ధి పనులను కాంగ్రేస్ ప్రభుత్వం ప్రారంభోత్సవాలు చేసుకోని గోప్పలు చెపుకోవడం సిగ్గుచేటని అన్నారు. ప్రజల కొసం పని చేసే మంత్రికి క్యాంపు తరువాయి 2లో

ఇసుక బజార్‌తో

# అక్రమ రవాణాకు చెక్

## మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



**ప్రజాపక్షం/మెదక్** :మెదక్ పట్టణంలో త్వరలో ఇసుక బజార్ ఏర్పాటుతో అక్రమ ఇసుక రవాణాకు చెక్ పెట్టడం జరుగుతుందని,నూతనంగా నిర్మించబడుతున్న ఇందిరమ్మ ఇంటి నిర్మాణాలకు ఇసుక సమస్య తీరబోతుందని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు. పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ ప్రాంగణంలో ఇసుక బజార్‌ను ప్రారంభిస్తున్నట్లు వివరించారు. పట్టణంలోని ఇందిరమ్మ గృహ నిర్మాణాలకు ఇసుక సమస్యను పరిష్కరించడానికి, మంచి చవకైన, నాణ్యమైన ఇసుకను ఇందిరమ్మ ఇంటి నిర్మాణాలకు అందించడానికి త్వరలోనే సాండ్ బజార్ ప్రారంభిస్తున్నామన్నారు.సాండ్ బజార్లో ఒక మెట్రిక్ టన్ ఇసుక సుమారుగా 1200 రూపాయలకే లభిస్తుందని, నూతనంగా ప్రారంభించుకోబోయే సాండ్ బజార్లో 1000 మెట్రిక్ టన్నుల ఇసుక స్టాక్ ఇప్పటికే వచ్చి ఉన్నట్లు తెలిపారు. సాండ్ బజార్ త్వరగా ప్రారంభించడానికి చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. ఈ సాండ్ బజార్ ఏర్పాటైన తర్వాత ఇసుక అక్రమ రవాణా నిర్మూలించగలం అని తెలిపారు.

# నామినేషన్ ప్రక్రియ పారదర్శకంగా జరగాలి

రాష్ట్ర ఎన్నికల అబ్జర్వర్ ప్రశాంత్ కుమార్

**ప్రజాపక్షం/వాజేడు:** నామినేషన్ల ప్రక్రియ పారదర్శకంగా జరపాలని రాష్ట్ర ఎన్నికల అబ్జర్వర్ ప్రశాంత్ కుమార్ స్థానిక సిబ్బందికి ఆదేశించారు. ములుగు జిల్లా వాజేడు మండలంలోని నాగారం, గుమ్మడిదొడ్డి, మొరుమూరు గ్రామ పంచాయతీలు నామినేషన్ కేంద్రాలను గురువారం పరిశీలించారు. అలాగే నామినేషన్ పత్రాలను క్షుణ్ణంగా పరిశీలించి, నీయమ్మ నిబంధనలు పాటించాలని, తప్పులకు తావు లేకుండా చూడాలని అధికారులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ విజయ, ఎంపిఓ శ్రీకాంత్ నాయుడు, డిటి, ఆర్ఐ కుమారస్వామి, జిపి కార్యదర్శులు తదితరులు ఉన్నారు.



# ఎన్నికల ప్రజాస్వామ్యంలో 'ఓటరు నీ పాత్రను పోషించు'

ప్రజాపక్షం/మద్దూరు/ధూళిమిట్ట : ప్రజలచేత ప్రజల కొరకు ప్రజలే ఎన్నుకొన్న ప్రభుత్వ విధానాన్ని ప్రజా స్వామ్యం అని చెప్పుకుంటాం. కాని నేడు ఆ ప్రజా స్వామ్యం బలహీనపడుతోందా అంటే నిజమేననిపి స్తోం ది. ప్రజాసంక్షేమం కోసం ప్రజలే ఎన్నుకున్న పాలకులు, నేడు ప్రజల బలహీనతలను ఆసరా చేసు కుంటూ, ఓటుకు నోటుతో కవ్విస్తూ, ఎన్నికల తరు వా త ఓటు వేసిన ఆ ప్రజలకే పట్టపగలే చుక్కలు చూపిస్తు న్నారు. ప్రజాస్వామ్య మనుగడకు కావాల్సిన ప్రధాన లక్షణాలలో భావ ప్రకటన స్వేచ్ఛ, లౌకికవాదం (సె క్యులరిజం) మత జోక్యంలేని ప్రభుత్వం, గణతంత్ర వ్యవస్థ, చట్టం ముందు అందరు సమానత్వం, ప్రథ మిక హక్కులు , ఓటు హక్కు వంటివి అత్యంత ప్రధాన మైనవి. పై వాటిలో ఏది తప్పిన ప్రజాస్వామ్య మనుగడ ప్రశ్నార్థకంలో పడుతుందనడంలో సందేహం లేదు. అందుకే ప్రజాసౌమ్య మనుగడకు, పైలక్షణాలలో అతి ముఖ్యమైనది "ఓటు హక్కు" దీని ద్వారానే మిగితవా టిని సాధించుకోవచ్చు, పొందవచ్చు. అందుకే భారత దేశానికి స్వాతంత్రము కోసం అనేక రకాలుగా పోరా టాలు సాగిన, వచ్చిన "స్వాతంత్రను కాపాడుకోవడా నికి ప్రధానంగా ఓటు అనే వజ్రాయుధాన్ని" రాజా్యగం ద్వార ప్రజల చేతికి అందించారు. అందుకే ప్రతి ఓటరు ఓటు అనే ఆయుధంతో పోరాడి రారాజుగా నిలుస్తారో, లేదు ఆ ఓటును అమ్ముకుని ఆ ఐదు సంవ త్సరాలు బానిసగా మారతారో నిర్ణయం ఓటరు చేతు ల్లోనే ఉంది. "గ్రామాలే దేశానికి పట్టుకొమ్మలు" అంటే గ్రామాల అభివృద్ధి దేశాభివృద్ధికిమూలం అని అర్థం. మహాత్మా గాంధీ చెప్పినట్లుగా, గ్రామాలు స్వయం స మృద్ధిగా, అక్షరాస్యతతో ఉన్నప్పుడు దేశం అభివృద్ధి చెందుతుంది. ఆర్థిక వ్యవస్థకు గ్రామాలు వెన్నుముక వంటివి ,దేశం యొక్క సౌభాగ్యానికి, సౌభ్రాతృత్వానికి గ్రామాలే మూలస్తంభాలుగా పరిగణించబడుతాయి. అందుకే ప్రస్తుతం జరుగుతున్న గ్రామపంచాయితీ ఎన్నికల్లో ఓటరు ఓటుకు నోటు అనే మహమ్మారి బారిన పడకుండా చైతన్యవంతంగా, నీ ఓటును నీ కోసం నిస్వార్థంగా పనిచేసే వ్యక్తికి వేసి, ఎన్నికల ప్రజా స్వామ్యంలో "ఓటరు నీ పాత్రను పోషించు" అని ఓటు హక్కును కల్పించిన రాజ్యాంగం అంటుంది. అందుకే ఓ "ఓటరు మహాశయ నీ విజ్ఞతే ప్రజాస్వామ్యానికి రక్ష" ఓటు హక్కును ప్రతి ఒక్క పౌరుడు స్వేచ్ఛయుత వాతా వరణంలో ఎలాంటి మానసిక, భౌతిక ఒత్తిళ్ళకు గురి కాకుండా ప్రశాంతంగా వినియోగించుకోవాలి. అప్పుడే ప్రజలకు వారిచేత , వారి కొరకు, వారి నాయ కత్వంలో పాలించే పాలకుల పాలన వ్యవస్థ ఏర్పాటు అవుతుంది.

## కాంగ్రెస్ పార్టీ నుంచి బహిష్కరణ

ప్రజాపక్షం/లింగాలఘణపురం:స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి ఆదేశాల మేరకు, మండలం లోని వనపర్తి గ్రామానికి చెందిన, పో కల చందీరాణి, కుమారస్వామిని, పార్టీ సభ్యత్వం రద్దుచేసి, పార్టీ నుండి వారి ఇద్దరిని బహిష్కరించ నైనదని, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు, కొల్లూరి నర్సింహులు (శివ కుమార్) తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ, గత కొద్ది రోజుల నుండి, పార్టీకి వ్యతిరేక కార్యక్రమాలు నిర్వహిస్తు న్నారని, వారు తెలిపారు.

## రాజన్‌పల్లిలో సర్పంచ్ నాలుగు వార్డుసభ్యులు ఏకగ్రీవం






ప్రజాపక్షం/గూడూరు: మహబూబాబాద్ జిల్లా గూడూరు మండలం 41 గ్రామపంచాయతీలు ఉండగా బుధవారం విత్ డ్రాలు పూర్తికాగా రాజన్ పల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి జాటోత్ మంగమ్మ రవినాయక్ ను గ్రామ సర్పంచ్‌గా ఏకగ్రీవంగా ఎన్నుకు న్నట్లు ఆర్వోతెలిపారు.అదేవిధంగా మూడు వార్డుస భ్యులు మాయబోయిన రమా నాలుగు వార్డుసభ్యులు ధనసరి రవి ఐదు వార్డుసభ్యులు ధారావత్ బిద్దెను ఏడవ వార్డుసభ్యులు కొరకోప్పల శ్రీనువాస్ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.గ్రామంలో 8 వార్డు సభ్యులకు నాలుగు వార్డు సభ్యులు ఏకాగ్రీవంగా కావడంతో మిగిలిన నాలుగు వార్డు సభ్యులకు ఎన్నికలు జరుగనున్నాయి.

## ప్రభుత్వంలో తగిన గుర్తింపు దక్కాలంటే ఐక్యంగా ఉండాలి

### రాష్ట్ర వికలాంగుల కో-ఆపరేటివ్ కార్పొరేషన్ చైర్మన్ ముత్తినేని వీరయ్య



ప్రజాపక్షం/కెయు క్యాంపస్ : ప్రభుత్వంలో తగిన గుర్తింపు దక్కాలంటే ఐక్యంగా ఉండాలని రాష్ట్ర వికలాం గుల కోఆపరేటివ్ కార్పొరేషన్ చైర్మన్ ముత్తినేని వీరయ్య అన్నారు. హన్మకొండ జిల్లా కాకతీయ యూనివర్సిటీ క్రాస్ రోడ్స్‌లో పెప్సీ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ సంగని మల్లేశ్వర్ నివాసంలో ఏర్పాటు చేసిన తేనీటి విందుకు తెలంగాణ రాష్ట్ర వికలాంగుల కోఆపరేటివ్ కార్పొరేషన్ చైర్మన్ ముత్తినేని వీరయ్య, గ్రేటర్ వరంగల్ పెరిక సంఘం ముఖ్య నాయకులతో కల్సి హాజరై య్యారు. ఈ సందర్భంగా వారు ఏర్పాటు చేసిన తేనీటి విందు నీ వారు స్వీకరించారు. అనంతరం ప్రభుత్వంలో ఉన్న ఏకైక ప్రతినిధి, కార్పొరేషన్ చైర్మన్ ముత్తినేని వీరయ్యను పూల బొకే, శాలువా తో ఘనంగా సత్కరించారు. అనంతరం చైర్మన్ వీరయ్య మాట్లాడుతూ కుల ఐక్యత కోసం అందరు పాటుపడాలని, అప్పుడే ప్రభుత్వం లో గౌరవం దక్కుతుందని అన్నారు. ఈ కార్య క్రమంలో పెరిక కుల సంఘం రాష్ట్ర, జిల్లా నాయకులు చింతం లక్ష్మి నారాయణ, ఆక రాధాకృష్ణ, సాయిని నరేందర్, ముడిదే వెంకటేశ్వర్లు,సందసాని నరేష్, అచ్చ పరమేశ్వర్, బోళ్ల వీరప్రతాప్, డాక్టర్ చింతం ప్రవీణ్ కుమార్, అప్పని సతీష్,బెడిదే అనిల్, బోలుగొడ్డు శ్రీని వాస్, దొంగరి శ్రీనివాస్, సంగని నాగార్జున,శ్రీరాం వీరయ్య, ధనలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## ఆర్‌టిసి డ్రైవర్‌తో దురుసుగా ప్రవర్తించిన వ్యక్తి అరెస్ట్



ప్రజాపక్షం/సిద్దిపేట అర్బన్:మద్యం సేవించి ఆర్‌టిసి డ్రైవర్‌తో దురుసుగా ప్రవర్తించిన వ్యక్తిని అరెస్ట్ చేసి రిమాండ్ చేసిన సంఘటన గురువారం సిద్దిపేట త్రీటౌన్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని పొన్నాల గ్రామ సమీపంలో చోటు చేసుకుంది. సిద్దిపేట త్రీటౌన్ ఇన్స్‌పెక్టర్ విద్యాసాగర్ తెలిపిన వివరాల ప్రకారం బరిగేల కళ్యాణ్ అనే వ్యక్తి 2 122025 రోజు గుండారం గ్రామంలో తన బంధువుల బర్త్‌డే పార్టీకి వెళ్లి మద్యం సేవించి సిద్దిపేటకు వస్తుండగా శనిగరం స్టేజ్ వద్ద మంచిర్యాల డిపోకు చెందిన ఆర్‌టిసి బస్సు తన పక్క నుండే వెళ్లిందనే కోపంతో బస్సును వెంబ డించి,బస్సు ముందు తన మోటర్‌సైకిల్‌ను అటూఇటూ తిప్పుతూ ముందుకు వెళ్లకుండా అడ్డుపడుతూ పొన్నాల గ్రామ శివారులోని ఫేమస్ హోటల్ వద్ద తన వాహనాన్ని అడ్డుపెట్టి బస్సును ఆపి డ్రైవర్‌తో దురుసుగా ప్రవర్తించి నట్లు ఆయన తెలిపారు. బస్సు డైవర్‌తోపాటు ప్రయాణి కులను కూడా ఇష్టానుసారంగా తిడుతన్నాడనే సమాచా రంతో త్రీటౌన్ ఇన్స్‌పెక్టర్ విద్యాసాగర్ తన సిబ్బందితో అక్కడికి వెళ్లి విచారించి డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్ట్ చేయగా మద్యం సేవించినట్లు తేలిందని ఆయన తెలిపారు. ఆర్ టిసి డైవర్ కోట నర్సయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి నిందితున్ని అరెస్ట్ చేసి అతని మోటర్‌సైకిల్,డ్రైవింగ్ లైసెన్స్ సీజ్ చేసి,నిందితున్ని రిమాండ్‌కు తరలించినట్లు త్రీటౌన్ ఇన్స్‌పెక్టర్ విద్యాసాగర్ తెలిపారు.

## నిబంధనల ప్రకారం పంచాయతీ ఎన్నికలు

ప్రజాపక్షం/జనగామ టౌన్: జిల్లాలో పంచా యితీ ఎన్నికలను నిబంధనల ప్రకారం నిర్వహిం చాలని రాష్ట్ర ఎన్నికల సంఘం కమిషనర్ ఐ రాణి కుముదిని అన్నారు. పంచాయితీ ఎన్నికల నిర్వ హణపై కమిషనర్ రాణి కుముదిని గురువారం వీ డియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సంద ర్భంగా ఆమె మాట్లాడుతూ ఏకగ్రీవంగా ఎంపికైన గ్రామ సర్పంచ్ పోస్టులకు ఫారం 10 ప్రకారం ఫలితాల ప్రకటన చేపట్టాలన్నారు. పోస్టల్ బ్యా లెట్ కోసం వచ్చిన ప్రతి దరఖాస్తు పరిశీలించి త ప్పనిసరిగా పోస్టల్ బ్యాలెట్ సౌకర్యం కల్పించా లని, ప్రతి మండలంలో పోస్టల్ బ్యాలెట్ ఫెసిలెటే ష న్ సెంటర్ ఏర్పాటుచేయాలన్నారు. బ్యాలెట్ పేపర్ నిబంధనల ప్రకారం ముద్రించాలన్నారు. ఎన్నికల ప్రచార సమయంలో ఎటువంటి ఎన్నికల ప్రవర్తన నియమావళ ఉల్లంఘనలు జరుగకుండా పక్కా నిఘా ఏర్పాటుచేయాలన్నారు. కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్, అబ్జర్వర్ రవి కిరణ్, తహశీ ల్దార్, ఎంపీడీవోలు, అధికారులు పాల్గొన్నారు.

## ఎస్ఎస్‌టి చెక్ పోస్ట్ బారి కేడ్‌ను ఢీకొన్న కారు

ప్రజాపక్షం/బెజ్జంకి:మద్యం సేవించి కారును నిర్ల క్ష్యంతో అతి వేగంగా నడిపి ప్రమాదానికి కారణ మైన ఘటన మండల పరిధిలోని దేవక్కపల్లి రాజీవ్ రహదారి చెక్ పోస్టు వద్ద బుధవారం అర్ధరాత్రి చోటు చేసుకుంది.పోలీసులు తెలిపిన వివరాల మేరకు స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో మండల పరిధిలోని దేవక్కపల్లి స్టేజి వద్ద ఏర్పాటు చేసిన చెక్‌పోస్టు బారికేడ్‌ను మద్యం మత్తులో ఇద్దరు యువకులు కారుతో అతి వేగంగా ఢీ కొన డంతో ఎస్ఎస్‌టీ విధి నిర్వాహణలో ఉన్న రాజగో పాల్‌పేట పోలీస్‌స్టేషన్‌కు చెందిన కానిస్టేబుల్ సిద్ది రాములుకు తీవ్ర గాయాలయ్యాయి.ఘటన అనం తరం నిందితులు ఇజ్జగిరి ఆదిత్య (29),సాతినేని అమృత్ కోటి (25) ఆగకుండా వెళ్ళిపోవడంతో ట్రేస్ చేసి కరీంనగర్ వాసులుగా గుర్తించి పట్టు కొని కేసు నమోదు ద్వారా అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు ఎస్ఐ బి.సౌజన్య తెలిపారు.

## జనగామ జిల్లాలో 10 పంచాయతీలు ఏకగ్రీవం

ప్రజాపక్షం / జనగామ :జనగామ జిల్లాలో పది పంచా యతీలు ఏకగ్రీవం అయ్యాయి. మొదటి విడత స్టేషన్‌ఘ నపూర్ నియోజకవర్గంలోని చిల్పూర్, స్టేషన్‌ఘనపూర్, లింగాలఘనపూర్, రఘునాథపల్లి, జఫర్‌గడ్‌లో నామినే షన్లు, స్క్రూటిని, విత్‌డ్రాలు పూర్తి కాగా 110 పంచాయ తీలకు గాను 10 పంచాయతీలు ఏకగ్రీవం అయ్యాయి. చిల్పూర్ మండలంలోని మూడు, స్టేషన్‌ఘనపూర్‌లో ఒ కటి, రఘునాథపల్లిలో ఐదు, జఫర్‌గడ్‌లో ఒక పంచా యతీ ఏకగ్రీవం అయ్యింది. ఏకగ్రీవం అయిన పంచాయ తీల్లో గురువారం ఉప సర్పంచ్‌ ఎన్నికల కూడా పూర్తి చేశారు. చిల్పూర్ లో 17 పంచాయతీలు ఉం డగా దేశీ యతండా, తీగల తండా, గార్లగడ్డ తండాలు ఏ కగ్రీవం అయ్యాయి. స్టేషన్‌ఘనపూర్ మండలంలోని జిట్టగూడెం, జఫర్‌గడ్‌లో దుర్గానాయక్ తండా ఏకగ్రీవం కా గా రఘు నాథపల్లి మండలంలో రామన్నగూడెం, అయ్యవారిగూ డెంలోసర్పంచ్‌వార్డుమెంబర్లుఏకగ్రీవం అయ్యాయి.

## బిఆర్ఎస్ పాలనలో హుస్నాబాద్‌ను అభివృద్ధిపథంలో నడిపించాం

(మొదటి పేజీ తరువాయి)

కార్యాలయంలోచుట్టు కంచె ఎందుకు ఏర్పాటు చేశారని ప్రశ్నిం చారు. మంత్రిగా పొన్నం ప్రభాకర్ అధికార హోదాలో హుస్నాబా ద్‌కు ఎన్ని నిధులు తెచ్చి ఎక్కడ కొత్త పనులు చేశారో చెప్పాలని అన్నారు. హుస్నాబాద్ నియోజకవర్గంలో సాగు నీరు, త్రాగు నీరు, రోడ్లు, పంచాయితీ భవనాలు, కమ్యూనిటీ భవనాలు, నిర్మించా మని అన్నారు. హుస్నాబాద్ డివిజన్ కేంద్రంలో మున్సిపల్ భవనం, ఐ వో సి , మాత శిశు సంక్షణ భవనం, ఆసుపత్రి , ఎల్లమ్మ చెరువు, ఇండోర్ స్టేడియం, ఏ సి పి కార్యాలయం, విద్యుత్ డి ఇ కార్యా లయం లాంటి ఎన్నో అభివృద్ధి పనులు చేశామని చెపుకుంటు పోతే శబూంతాదంత పోదుగు వుంటుందని అన్నారు. నియోజకవర్గ ప్రజలకు అన్ని విధాల ఉపయోగపడేదేకు నూతనంగా నిర్మించిన ఆసుపత్రి భవనం ఎందుకు కూలగొట్టారో ప్రజలకు వివరించాలని సతీష్‌బాబు ప్రశ్నించారు. మంత్రి పదవి భాధ్యతలు చేపట్టి గౌరవెలి కేటాయించినట్లు ప్రకటించుకుని నేటికి పనులు ఎందుకు ప్రారంభం చేయలేదని ప్రశ్నించారు. ప్రజలకు అందు బాటులో లేకుండ హైదరాబాద్‌లో ఉంటు ప్రజ సమస్యలను విస్మరించేది మీరు కాదా, మీ వద్దకు అధికారుల తమ సమస్యలను చెప్పుకునేందుకు వస్తే కసురుకుని పంపించే మీదని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మెన్ లు, మార్కెట్ కమిటీ చైర్మెన్లు, మండల పార్టీ అధ్యక్షులు పాల్గొన్నారు.

## స్థానిక సంస్థలకు ఎన్నికల దృష్ట్యా కట్టుదిట్టంగా చెక్ పోస్ట్‌ల నిర్వహణ

(మొదటి పేజీ తరువాయి)

మాట్లాడుతూ స్థానిక సంస్థలను దృష్టిలో ఉంచుకొని ప్రశాంత వాతా వరణంలో ఎన్నికలను నిర్వహించేందుకు జిల్లా ఫంకజ్ ఆదేశాను సారంగా నారాయణ ఖేడ్ సబ్ డివిజన్ పరిధిలో గల అంతర్ రాష్ట్ర సరిహద్దు చెక్ పోస్ట్‌లను సమస్మాత్మక పోలింగ్ కేంద్రాలను సంద ర్శించి అక్కడి పరిస్థితులను తెలుసుకున్నారు. ఎన్నికలను ప్రభా వితం చేసే ఏలాంటి అక్రమ మద్యం ,డబ్బు, సరపరా కాకుండా ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేయాలని అందుకు వాహనదా రులు పోలీసులకు సహకరించాల్సిందిగా సూచించారు. సమస్మా త్మక పోలింగ్ కేంద్రాలను సందర్శించి గత ఎన్నికలలో అల్లర్లు సృష్టించిన వారిని హిస్టరీ షీటర్లకు కౌన్సిలింగ్ నిర్వహించి సత్ప్రవ ర్తన కోరుతూ ముందస్తుగా రౌండ్ ఓవర్ చేయాలని ,ప్రతి రోజు ఆయా గ్రామాలను సందర్శించి అల్లర్లకు తావు లేకుండా చూడాలని అధికారులను సూచించారు.

## అక్రమ కేసులు ఎత్తి వేయాలి

ప్రజాపక్షం/మహబూబాబాద్:టిఆర్ఎస్ హయాంలో ఉద్యమకారు లపై పెట్టిన అక్రమ కేసులు ఎత్తివేయాలని సిపిఐ మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బి అజయ్ సారథి రెడ్డి డిమాండ్ చేశారు. గురువారం ఆర్టీసీ కేసులో భాగంగా సిపిఐ శ్రేణులు కోర్టుకు హాజరయ్యారు. ఈ సందర్భంగా అజయ్ సారథి రెడ్డి మాట్లాడుతూ నాడు కెసిఆర్ ప్రభు త్వంలో ఆర్టీసీ ప్రభుత్వంలో విలీనం చేయాలని వామపక్ష పార్టీ నేతలు సిపిఐ ఎ ఐ టి యు సి సి ఆధ్వర్యంలో చేసిన పోరాటంలో భాగంగా అక్రమంగా కేసులు పెట్టారన్నారు. నూతనంగా వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యంగా రేవంత్ రెడ్డి ఆక్రమ కేసులు ఎత్తి వేసే విధంగా చొరవ చూపాలని ఆయన విజ్ఞప్తి చేశారు. కోర్టుకు హాజరైన వారిలో పెరుగు కుమార్,రేషపల్లి నవీన్, చింతకుంట్ల వెంకన్న, మామిండ్ల సాంబలక్ష్మి , వెలుగు శ్రావణ్, ఎండి ఫాతిమా, నర్రా శ్రావణ్ ,మంద శంకర్, ఎర్రోజు పద్మ, షంషీర్, ఐలయ్య, బిచ్చా నాయక్, బాబు వెంకన్న, పూనసత్యం, ఎండి అలీమా, తండ వినోద, లక్ష్మీ నర్సు, రమ, రామ నర్సు, రమేష్ హాజరయ్యారు.

**విద్యుత్ సమస్యలు పరిష్కరించాలి:**మహబూబాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని 22వ వార్డు స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ఎదుట కొండపల్లి గోపాలరావు నగర్ ఏరియా వద్ద గల ప్రజలకు విద్యుత్ స్తంభాలు లేక విద్యుత్ సమస్యతో ఇబ్బందులు పడుతున్నా రని వెంటనే విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేసి విద్యుత్ సమస్యలు పరిష్కరించాలని గురువారం సిపిఐ మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బి అజయ్ సారథి రెడ్డి విద్యుత్ అధికారులను కోరారు. ఈ ప్రాంతంలో విద్యుత్ అధికారులతో కలిసి తిరిగి ఎక్కడెక్కడ స్తంభాలు వేయాలో వారికి చెప్పి వెంటనే వేసి వారి సమస్యలు పరిష్కరించాలని కోరారు. ఈ సందర్భంగా స్థానిక ఉన్న ప్రజలు కూడా విద్యుత్ అధికారులకు సహకరించి సమస్య పరిష్కారం చేసుకొనుటకు అందరు కలిసి కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ అధికారులు శ్రీనివాస్, స్థానికులు రాము, బొబ్బిలి వినోద్, పగిండ్ల వినయ్, యాదాద్రి, పెరుగు కుమార్, చింతకుంట్ల వెంకన్న, వీరవెల్లి రవి, వెలుగు శ్రావణ్, గాదం శ్యాంప్రసాద్ యాదవ్, బద్ది చరణ్ పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులకు శంకుస్థాపన

## ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి



**ప్రజాపక్షం/హనుమకొండ టౌన్ :** హనుమకొండ లోని 4వ డివిజన్ అక్షర కాలనీ, దుర్గా కాలనీలో రోడ్లు సైడ్ డ్రైనేజీ మంచినీటి పైప్లైన్ అభివృద్ధి పనులకు కొబ్బరికాయ కొట్టి వరంగల్ పశ్చిమ నియోజకవర్గం ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి శంఖుస్థాపన చేశారు. ఎమ్మెల్యేతో పాటు స్థానిక నాల్గవ డివిజన్ అధ్యక్షులు భాష బోయిన శ్రీధర్ యాదవ్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా నాలుగో డివిజన్ అధ్యక్షులు మాట్లాడుతూ గత పది సంవత్సరాల బిఆరెస్ పాలనలో జరగని అభివృద్ధి కాంగ్రెస్ ప్రభుత్వంలో ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి సహకారంతో డివిజన్ అభివృద్ధిలో ముందుకు పోతుందని, ఇలాంటి ఎమ్మెల్యే ఉండడం మన అదృష్టమని అన్నారు. డివిజన్ అభివృద్ధిలో ఎప్పటికీ నేను ముందు వరుసలో ఉంటానని డివిజన్ అభివృద్ధికి ఎల్లవేళలా కష్టపడతానని డివిజన్ అధ్యక్షులు అన్నారు.ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు భాష బోయిన కుమార్ యాదవ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అంబేద్కర్ రాజు, తోట రమేష్, కొడాలి అనిల్,సయ్యద్ గౌస్, రాజేందర్, కాలనీల పెద్దమనుషులు నేతల రఘు,సూదుల సాంబయ్య , సూరయ్య ,మెరుగు కొమురెల్లి,కట్టమల్లు,కట్ట స్వామి ,కృష్ణ, కాజా ,వెంకట్ నర్సు ,వీరేశం, రవీందర్, రాజేశం,యూత్ అధ్యక్షులు రాజు ,సూదుల రాజు కుమార్, భరత్ ,చింటూ నాగరాజు,కాలనీవాసులు డివిజన్ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## జనసేన పార్టీలో చేరిన మాజీ మున్సిపల్ కౌన్సిలర్ రావీష్



**ప్రజాపక్షం/మహబూబాబాద్:**మహబూబాబాద్ మున్సిపల్ మాజీ కౌన్సిలర్ దాసరి రావీష్ గురువారం జనసేన పార్టీలో చేరారు. జనసేన పార్టీ కార్యదర్శి తాళ్ళూరి శ్రీరాం ఆధ్వర్యంలో హైద్రాబాద్‌లో ఆయన పార్టీలో చేరారు. జనసేన పార్టీ అభివృద్ధికి కృషి చేస్తానని ఆయన తెలిపారు.

## అండర్ 14 రాష్ట్రస్థాయి క్రికెట్ పోటీలకు ఎంపిక



**ప్రజాపక్షం/మహబూబాబాద్:** ఈ నెల 5 వ తేదీ నుండి 7 వరకు భద్రాద్రి కొత్తగూడెంలో జరగనున్న తెలంగాణ రాష్ట్ర స్థాయి 69వ ఎస్‌జి ఎఫ్ ఐ అండర్ 14 ఇయర్స్ క్రికెట్ పోటీలకు మహబూబాబాద్ మండల కేంద్రం లోని పర్వతగిరి ఉన్నత పాఠశాలకు చెందిన గూగు లోతు సంతోష్ ఎంపికైనట్లు ఆ పాఠశాల ప్రధానుఉపాధ్యాయులు మందుల శ్రీరాములు తెలిపారు. గత నెల లో ఉమ్మడి వరంగల్ జిల్లా స్థాయి లో జరిగిన సెలెక్షన్స్ నందు ప్రతిభ కనబరచి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైనట్లు తెలిపారు. ఈ సందర్భంగా సంతోష్ ను పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ అవారి శ్రీనివాస్, ఇంచార్జి ప్రధానోపాధ్యాయులు నట్టే రవి , అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ మందుల పద్మ, ఉపాధ్యాయులు యం. రవి కుమార్, ఉమారాణి, క్రిష్ణ , ప్రభాకర్ ,నాగవర్ధన్ , శ్రీలత , రాములు , తోటి విద్యార్థులు అభినందించారు.

## ట్రాఫిక్ జరిమానాలపై ఎలాంటి రాయితీ లేదు

**ప్రజాపక్షం/వరంగల్ క్రైమ్ :** గత కొద్ది రోజులుగా ఈనెల 13 వ తేదీన జరిగే జాతీయ మెగా లోకదాలత్ లొ పెండింగ్ ట్రాఫిక్ చలానాలు డిస్కౌంట్ తో పరిష్కారం చేసుకోవచ్చు అని కొంత మంది వీడియోలతో అసత్యప్రచారం చేస్తున్నారని హన్మకొండ ట్రాఫిక్ ఇన్స్ స్పెక్టర్ సీతారెడ్డి తెలిపారు. పెండింగ్ ట్రాఫిక్ చలానాలు డిస్కౌంట్ తో పరిష్కారం చేసుకోవచ్చు అనే ఉత్తరువులు ఉంటే ప్రభుత్వం, పోలీస్ డిపార్టుమెంటు నుండి తప్పకుండా ప్రకటన వస్తుందని, ఇప్పటి వరకు అటువంటి ఉత్తరువులు ఏమి లేవు అని తెలిపారు. అలాగే సామజిక మాధ్యామాలలో అసత్య ప్రచారం చేసి ప్రజలను గందరగోళం కి గురి చేయవద్దని పోలీస్ తరుపున విజ్ఞప్తి చేస్తున్నామని తెలిపారు. వాహన దారులు ట్రాఫిక్ రూల్స్ అతిక్రమించి చలానాల బారిన పడవద్దు అని, ఇప్పటికే పెండింగ్ ఉన్న చలానాలు కొత్త చట్టం (చలానాలు ఉంటే వాహనం నిలుపుదల చేయడం, డ్రైవింగ్ లైసెన్స్ రద్దు కావడం, వాహన యజమాని పేరు మార్పు జరగకపోవడం లాంటివి) రాక ముందే మీ వాహనాల పై పెడింగ్ ట్రాఫిక్ చలానాలు క్లియర్ చేసుకోవాలని ఆయన సూచించారు.

## బాలాజీ టెక్నో స్కూల్‌లో భారత నౌకాదళ దినోత్సవం




**ప్రజాపక్షం/ నర్సంపేట :** నర్సంపేట మండలం లక్నెపల్లి గ్రామంలోని బాలాజీ టెక్నో స్కూల్లో ఎన్‌సిసి పదవ బెటాలియన్ ఆదేశాల మేరకు ఎన్‌సిసి థర్డ్ ఆఫీసర్ ఎం డి రియాజుద్దీన్ ఆధ్వర్యంలో భారత నౌకాదళ దినోత్సవం గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎన్‌సిసి క్యాడేట్లు పాల్గొని వివిధ విన్యాసాలు చేశారు.ఈసందర్భంగా ప్రిన్సిపాల్ పి రాజేంద్రప్రసాద్ హాజరై ప్రసంగించారు. భారత రక్షణ వ్యవస్థలో త్రివిధ దళాలు అత్యంత జాగరూకతతో కృషి చేస్తున్నాయని, అందులో భాగమైన భారత నావికాదళం నేడు 55 వేల సిబ్బందితో ప్రపంచంలో నాలుగవ అతి పెద్ద నావికా దళం అని తెలిపారు. కేవలం దేశ రక్షణే కాకుండా మానవతా సహాయాలకు ప్రకృతి వైపరీత్యాలు సంభవించినప్పుడు సహాయం కొరకు భారత ప్రభుత్వం భారత నావికాదళాన్ని వినియోగిస్తుందని గుర్తు చేశారు. అంతే కాకుండా తీరంలో కాపుకాస్తు శత్రుమూకలను తరిమికొడుతూ దేశాన్ని కాపాడుతున్న నౌకాదళానికి రుణపడి ఉండాలన్నారు. 1971లో జరిగిన ఇండో పాక్ యుద్ధంలో నిర్వహించిన ఆపరేషన్ ట్రైడెంట్లో భారత నావికాదళం చేసిన కృషి, పాత్రను గౌరవించడానికి ప్రతి సంవత్సరం డిసెంబర్ 4ను భారత నావికాదళం దినోత్సవాన్ని జరుపుకుంటారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రమేష్, భవానిచంద్, వినోద్, పార్వతి, సతీష్, గోపి, అరుంధతి, రవీందర్ రెడ్డి, రాజీవ్ తదితరులు పాల్గొన్నారు.

## కుటుంబ నియంత్రణ ప్రతి ఒక్కరి బాధ్యత

### జిల్లా వైద్య శాఖ అధికారి డాక్టర్ మధుసూదన్



**ప్రజాపక్షం/భూపాలపల్లి :**కుటుంబ నియంత్రణ ప్రతి ఒక్కరి బాధ్యత అని డిఎంహెచ్ఓ డాక్టర్ మధుసూదన్ పేర్కొన్నారు. జిల్లా కేంద్రం లోని ప్రభుత్వ ఆసుపత్రిలో నిర్వహిస్తున్న కుటుంబ నియంత్రణ చికిత్స శిబిరాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పురుషులకు కోత కుట్టులేని కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు చేస్తున్నామన్నారు. ఈ శిబిరాన్ని పురుషులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఆపరేషన్ తర్వాత ఎలాంటి సమస్యలు ఉండవని అన్ని పనులను చేసుకోవచ్చని తెలిపారు. ఇప్పటివరకు 109 ఆపరేషన్లు నిర్వహించడం జరిగినది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో పిఓఎంసిహెచ్ డాక్టర్ శ్రీదేవి, డెమో శ్రీదేవి టెక్నికల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రచారంలో దూసుకుపోతున్న సర్పంచ్ అభ్యర్థి కిరణ్

### ప్రచారంలో పాల్గొన్న జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ పోరిక గోవింద్ నాయక్

**ప్రజాపక్షం/గోవిందరావుపేట:** స్థానిక ఎన్నికలో భాగంగా భారత రాష్ట్ర సమితి పార్టీ బలపర్చిన సర్పంచ్ వార్డు సభ్యుల అభ్యర్థులకు మద్దతుగా ఈ రోజు గోవిందరావుపేట మండల కేంద్రంలో ప్రచారంలో భాగంగా వివిధ వార్డులో ప్రచార కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ పోరిక గోవింద్ నాయక్ గోవిందరావుపేట గ్రామ సర్పంచ్ గా బీఆర్ఎస్ పార్టీ బలపర్చిన పోరిక కిరణ్ కుమార్ గారికి మద్దతుగా ఉంగరం గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ఓటర్లు మద్దతు కూడగట్టుతు ప్రచారం నిర్వహించారు పోరిక కిరణ్ కుమార్ గారి గెలుపు గ్రామం అభివృద్ధి వైపు మలుపు కిరణ్ కుమార్ ఉంగరం గుర్తుకు ఓటు వేయడం ద్వారానే గ్రామంలోని అన్ని సమస్యలకు పరిష్కారం లభిస్తుంది అని గోవింద్‌నాయక్ అన్నారు ఈ ప్రచారం కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ అలూరి శ్రీనివాసరావు మాజీ ఉప సర్పంచ్ హన్మంత్‌రావు మండల పార్టీ అధ్యక్షులు నరసింహనాయక్ గ్రామ పార్టీ అధ్యక్షులు రమేష్ సీనియర్ నాయకులు మాచినేని సాంబశివరావు కీర్తి రవి గోగినేని వెంకటేశ్వరరావు బొల్లం శివ లింగారెడ్డి రామారావు సీనియర్ నాయకులు కార్యకర్తలు మహిళా కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## నేడు అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం

**ప్రజాపక్షం/జనగామ టౌన్:** జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ ఆదేశాల మేరకు అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవాన్ని పురస్కరించుకుని ఈనెల 5వ తేదీన జూబ్లి ఫంక్షన్‌హాల్, నారాయణ స్కూల్ దగ్గర అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవాన్ని నిర్వహించడం జరుగుతుందని జిల్లా సంక్షేమాధికారి కోదండ రాములు ఒక ప్రకటనలో తెలిపారు. కావున దివ్యాంగులు, దివ్యాంగ సంఘ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొని వేడుకలను విజయవంతం చేయాలన్నారు

## అండర్ డ్రైనేజీ పనులు వెంటనే పూర్తి : రవికుమార్



**ప్రజాపక్షం/వరంగల్ టౌన్:** గత ఐదేళ్లుగా నత్తనడకన నడుస్తున్న డ్రైనేజీ పనులు వెంటనే పూర్తి చేయాలని డిమాండ్ చేస్తూ శివనగర్ వాటర్ ట్యాంకు వద్ద మండలాధ్యక్షుడు మహ్మద్ రఫీ ఆధ్వర్యంలో బీజేపీ శ్రేణులతో కలిసి చేపట్టిన నిరసనలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు గంట రవికుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. గత ఐదేళ్ల నుంచి శివనగర్ అండర్ డ్రైనేజీ నిర్మాణ పనులు నత్తనడకన నడుస్తున్నాయన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ ఎమ్మెల్యే పట్టించుకోకపోగా ప్రస్తుత స్థానిక మంత్రి కొండా సురేఖ కూడా అలాగే ఉండటం విడ్డూరంగా ఉందని స్థానిక మంత్రి కమీషన్లపై ఉన్న శ్రద్ధ ప్రజా సమస్యలపై లేదన్నారు. నర్సంపేట నుంచి ఖమ్మం వెళ్లే రహదారిలో అనేకఅ వాంతరాలు జరుగుతున్నాయని ఎలాంటి ప్రమాదాలు జరుగముందే తక్షణమే పనులు పూర్తి చే యాలన్నారు. బీజేపీనాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## బిసిలను మోసం చేస్తున్న ప్రభుత్వం

### గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ బుర్ర రమేష్ గౌడ్




**ప్రజాపక్షం/భూపాలపల్లి :**బీసీలను రిజర్వేషన్ పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలను మోసం చేసిందని గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ బుర్ర రమేష్ గౌడ్ ఆరోపించారు. గురువారం భూపాలపల్లి జిల్లా కేంద్రం లోని టిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బుర్ర రమేష్ మాట్లాడుతూ, గత బిఆర్ఎస్ ప్రభుత్వం 20 బీసీ కుల సంఘాలకు జిల్లా కేంద్రంలో భూములు కేటాయించి 9 కోట్ల 50 లక్షల మంజూరు చేయించడం జరిగిందని, మేము చేసే పోరాటానికి బీసీ జేఏసీ మాతో కలిసి రావాలి. బుర్ర రమేష్ కోరారు.మోసపూరిత వాగ్దానాలు పునాదులపై ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం. కామారెడ్డి బీసీ డిక్లరేషన్ బూటకం అని, బీసీల కోసం బిఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్ర రాజధాని హైదరాబాదులో అన్ని కుల సంఘాల భవనాలను గుర్తించి ఇచ్చినారని, అదే స్ఫూర్తితో జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో భూపాలపల్లి నియోజకవర్గంలో మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరెడ్డి అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్, ఐటి మంత్రివర్యులు కేటీఆర్ ని ఒప్పించి మెప్పించి 20 బీసీ కుల సంఘాలకు జిల్లా కేంద్రంలో భూములు కేటాయించి 950 లక్షలు మంజూరు డిఎండీటి నిధులు మంజూరు చేయించారన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ ఎస్ వి నాయకులు పాల్గొన్నారు.

## రమేష్ విగ్రహ ఆవిష్కరణ

**ప్రజాపక్షం/నెక్కొండ:** మండలంలోని మన కోమటిపల్లి తండాకు చెందిన దేశం కోసం తన ప్రాణాలను సైతం వదులుకొని తన కుటుంబానికి దూరమై మన దేశ రక్షణ కోసం ఎంతో త్యాగం చేసిన మన తండా వాసుడు, మంచి గుణవంతుడు గుగులోతు రమేష్ మన నేషనల్ హైవే పక్కన ఉన్న కొమటిపల్లి తండా క్రాస్‌లో పల్లె ప్రకృతి దగ్గరలో అతని విగ్రహ ఆవిష్కరణ సందర్భంగా ఈ విగ్రహావిష్కరణలో తండా వాసులు, భూపతి పేట గ్రామ పంచాయతీ మంగళవారిపేట, వేపచెట్టు తండా గ్రామ పంచాయతీ ప్రజలు పెద్దయెత్తున పాల్గొనాలని ఇస్లావత్ రాములు నాయక్ గురువారం తెలిపారు. .

# పంచాయతీ పోరులో బిజెపి డీలా..!

## కమల దళానికి స్థానిక సంస్థల పరీక్ష..

**ప్రజాపక్షం/రామాయంపేట:** పంచాయతీ పోరులో కాంగ్రెస్, బిఆర్ఎస్ దూకుడుగా వ్యవహరిస్తుంటే భారతీయ జనతా పార్టీ మాత్రం డీలా పడినట్లు స్పష్టమవుతుంది. మెదక్ జిల్లా రామాయంపేట మండలంలో పంచాయతీ ఎన్నికలను రెండో విడతలో నిర్వహించాలని ఎన్నికల అధికారులు ప్రకటించడంతో పల్లెల్లో పండుగ వాతావరణం నెలకొంది. అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి మద్దతు ఇచ్చిన ప్రజలు పార్లమెంట్ ఎన్నికల్లో మాత్రంబిజెపికి పట్టం కట్టారు. ఆ తర్వాత వచ్చిన గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిజెపి నుండి పోటీ చేసినఅంజిరెడ్డికి అండగా నిలిచారు. పంచాయతి ఎన్నికల్లో ప్రతి చోటా పోటీ చేస్తామని ప్రకటించిన బాజాపా అధిష్టానం ఆదిశగా ప్రయత్నాలు చేయకపోవడంతో కమలం కార్యకర్తలు నిరుత్సాహానికి గురవుతున్నారు. పార్లమెంట్, ఎమ్మెల్సీ ఎన్నికల గెలుపుతో జోష్ మీదున్న కార్యకర్తలకు పోటీ చేస్తామని ఆశ ఉన్నప్పటికి స్థానిక నాయకులు, మండల నాయకుల మధ్య సమన్వయ లోపంతో గ్రామాల్లో ఉన్న కార్యకర్తలు వెనుకడుగు వేస్తున్నారు. కార్యకర్తలను, నాయకులను సమన్వయ పరిచే నాయకుడు లేకపోవడం ఆపార్టీకి నష్టం చేకూర్చేలా ఉంది. రామాయంపేట మండలంలో బిజెపికి రాష్ట్ర స్థాయి నాయకులు ఉన్నప్పటికి వారు స్థానిక పోరులో కనిపించడంలేదు. జిల్లా పరిషత్ ఎన్నికల్లో పోటీ చేస్తానని ప్రచారం చేసుకుంటున్న అక్కన్నపేట గ్రామానికి చెందిన ఆనేత కూడా స్థానిక పోరులో స్తబ్ధుగానే ఉన్నారు. కొన్ని గ్రామాల్లో బూత్ స్థాయిలో మంచి పట్టు ఉన్నప్పటికి వారికి అవసరమైన మద్దతును అందించడంలో స్థానిక నాయకులు విఫలమవుతున్నారనే విమర్శలు ఉన్నాయి. కాంగ్రెస్, బిఆర్ఎస్ మద్దతుతో పంచాయతి ఎన్నికల్లో పోటీచేస్తున్న అభ్యర్థులు హడవుడి చేస్తుండగా, కొన్ని చోట్ల బిజెపి మద్దతుతో పోటీ చేస్తున్న వారికి ఆపార్టీ నాయకుల మద్దతు కొరవడినట్లు తెలుస్తుంది. స్థానిక సంస్థల ఎన్నికలు రాష్ట్ర రాజకీయాలల్లో కీలక పరిమాణంగా ప్రకటిస్తారు కాబట్టి ఈఫలితాలు రాబోయే మండల పరిషత్, జిల్లా పరిషత్, మున్సిపల్ ఎన్నికల్లో ప్రభావం చూపిస్తుంది. స్థానిక ఎన్నికల్లో ఈ డీలాను అదిగమించాలంటే ఈ జిల్లాకు ప్రాథినిత్యం వహిస్తున్న ఎంపీ రఘునందన్‌రావు ప్రత్యేక శ్రద్ధ వహించి జిల్లా, మండల, గ్రామ స్థాయి నాయకులను సమన్వయ పరిచి పార్టీ నిర్మాణాన్ని బలోపేతం చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది. లేకపోతే చురుగ్గా ఉన్న కార్యకర్తలు కూడా ప్రత్యామ్నాయం కోసం పరితపించవచ్చు.

## అపరిచిత ఒటిపిలకు స్పందించొద్దు

**ప్రజాపక్షం/నిజాంపేట్:** ఆధునిక పరిజ్ఞానం పెరిగిన కొలది సైబర్ నేరగాళ్ళు నూతన పద్ధతులతో ప్రజలను మోసం చేస్తూ డబ్బులను కాజేస్తున్నారని అపరిచిత ఓటీపీలకు ఎవరు స్పందించవద్దని స్థానిక ఎస్సై రాజేష్ అన్నారు. నిజాంపేట మండలం నస్కల్ గ్రామంలో ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, ప్రతి ఒక్కరు సైబర్ నేరగాళ్ల పై అవగాహన కలిగి ఉండాలన్నారు. సైబర్ క్రైమ్ బారిన పడితే 1930 నెంబర్‌కు కాల్ చేయాలన్నారు. అలాగే ప్రతి ఒక్కరు తమ ఓ టు హక్కును విధిగా వినియోగించుకోవాలన్నారు. ఏలాంటి ప్రలోభాలకు లొంగకు ండా స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని సూచించారు. ఈ కా ర్యక్రమంలో పోలీసులు గ్రామ ప్రజలు ఉన్నారు.

## ఏడుపాయలలో అమ్మవారి పల్లకి సేవ

**ప్రజాపక్షం/పాపన్నపేట:** పవిత్ర పుణ్యక్షేత్రమైన ఏడుపాయల వన దుర్గ భవాని మాత సన్నిధిలో గురువారం పౌర్ణమి పురస్కరించుకుని పల్లకి సేవ నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారి ఉత్సవ విగ్రహానికి ప్రత్యేక పూజలు నిర్వహించి పల్లకిలో ఊరేగించారు. ఆలయ, ఆలయ సిబ్బంది సూర్య శ్రీనివాస్, ప్రతాపరెడ్డి, బ్రహ్మచారి, నరసింహులు, నరేష్ ,బత్తిని రాజు వరుణాచారి తో పాటు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఓటర్లను మభ్య పెటొద్దు

**ప్రజాపక్షం/రేగోడ్:** పంచాయతీ ఎన్నికల్లో ఓటర్లను ప్రలోభాలకు గురిచేస్తూ మభ్య పెట్టొద్దని ఎన్నికలను ప్రశాంతంగా జరుపుకోవాలి అల్లాదుర్గం సిఐ రేణుక అన్నారు గురువారం రేగోడ్ గాంధీ చౌక్ వద్ద ప్రజలతో మాట్లాడారు పంచాయతీ ఎన్నికల్లో గొడవలు పడి కోర్టుల చుట్టూ తిరగకుండా చూసుకోవాలని అన్నారు ఎన్నికల్లో ఒకసారి కేసు నమోదు అవుతే ఐదేళ్లపాటు కోర్టుల చుట్టూ తిరగాల్సి వస్తుందని అన్నారు ఎన్నికల సందర్భంగా ఎవరైనా ఇబ్బందులు పెడితే వెంటనే స్థానిక పోలీస్ స్టేషన్ లో లేదా 108కు ఫోన్ చేసి ఫిర్యాదు చేయాలని సూచించారు ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు ఎస్సై పోచయ్య సిబ్బంది తదితరులు ఉన్నారు

## ఘనంగా మహా పడిపూజ

### పాల్గొన్న మాజీ డిప్యూటీ స్పీకర్ పద్మదేవేందర్ రెడ్డి

**ప్రజాపక్షం/నిజాంపేట్:** నిజాంపేట్ మండలం కేంద్రంలో రంజిత్ గౌడ్ గురు స్వామి ఆధ్వర్యంలో అయ్యప్ప స్వామి మహా పడిపూజ గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ డిప్యూటీ స్పీకర్, మెదక్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షురాలు యం.పద్మ దేవేందర్ రెడ్డి పాల్గొని అయ్యప్ప స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా పద్మాదేవేందర్ రెడ్డి మాట్లాడుతూ, స్వామి వారి పడిపూజ మహోత్సవంలో పాల్గొనడం ఎంతో సంతోషంగా ఉందని అన్నారు. ప్రజలకు అయ్యప్ప స్వామి కృపా కటాక్షాలు తప్పకుండా ఉండాలని, స్వామివారి చల్లని చూపు మెదక్ జిల్లా ప్రజలపై ఉండాలని కోరారు. అయ్యప్ప స్వామి పూజలో పాల్గొనడం ఆనందంగా ఉందని, భక్తుల శ్రద్ధ,సేవాభావం స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గురుస్వాములు, మాల ధారులు మరియు నిజాంపేట్ పిఎసిఎస్ చైర్మన్ బాపురెడ్డి, మండల అధ్యక్షులు సుధాకర్ రెడ్డి, గ్రామ అధ్యక్షులు నాగరాజు, మాజీ కో ఆప్షన్ సభ్యులు అబ్దుల్ ఆజీజ్, మాజీ సర్పంచ్ తిరుమల్ గౌడ్, మాజీ ఎంపీటీసీ వెంకట స్వామి, నాయకులు కిష్ట రెడ్డి, రామ గౌడ్ మావురం రాజు, శ్రీకాంత్ గౌడ్, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## లక్ష్యాన్ని ఎంచుకొని చదివితే మెరుగైన ఫలితాలు

### ప్రిన్సిపాల్ సత్తయ్య



**ప్రజాపక్షం/అల్లాదుర్గం:** అల్లాదుర్గం విద్యార్థులు లక్ష్యాన్ని ఎంచుకొని ముందుకు వెళితే మెరుగైన ఫలితాలు పొందవచ్చని ప్రభుత్వం జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ సత్తయ్య సూచించారు. గురువారం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు ఇంగ్లీష్ సబ్జెక్టు పై విద్యార్థులకు అవగాహన కల్పించారు. సందర్భంగా రాబోయే వార్షిక పరీక్షల్లో మెరుగైన ఫలితాల కోసం విద్యార్థులకు స్పోకెన్ ఇంగ్లీష్, ప్రత్యేక క్లాసులు ఏర్పాటు చేసి విద్యార్థులకు బోధించారు. సందర్భంగా మాట్లాడుతూ, విద్యార్థులు కష్టంతో కాకుండా ఇష్టంగా చదివినప్పుడే మంచి ఫలితాలు వస్తాయన్నారు. విద్య తోనే ప్రతి ఒక్కరు ఉన్నత స్థాయికి చేరుకుంటారని ప్రతి విద్యార్థి ఆధునిక సాంకేతికతను అందిపుచ్చుకుంటూ ముందుకు సాగాలన్నారు. వచ్చే ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచి కళాశాలకు, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, శ్యామ్ రావు, శివ కుమార్, తదితరులు ఉన్నారు.

## రోశయ్య సేవలు చిరస్మరణీయం

### మెదక్ జిల్లా అదనపు కలెక్టర్ నగేష్



**ప్రజాపక్షం/మెదక్:** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా, తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాల గవర్నర్ గా పనిచేసిన మాజీ ముఖ్యమంత్రి కొణిజేటి రోశయ్య అందించిన సేవలు చిరస్మరణీయమని జిల్లా అదనపు కలెక్టర్ నగేష్ అన్నారు. గురువారం జిల్లాలోని సమీకృత కలెక్టర్ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన కొణిజేటి రోశయ్య వర్ధంతి కార్యక్రమానికి డిఆర్ఓ భుజంగరావు, యువజన క్రీడల నిర్వహణ అధికారి రమేష్, కలెక్టరేట్ కార్యాలయ సూపరిండెంట్ లు ఇతర అధికారులతో కలిసి హాజరై రోశయ్య చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ నగేష్ మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఆర్థిక మంత్రిగా ఎన్నో సార్లు బడ్జెట్ ప్రవేశపెట్టారని, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా పని చేసి రాష్ట్రాన్ని వినూత్న సంస్కరణలతో అభివృద్ధి చేశారని తెలిపారు. అనంతరం తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాల గవర్నర్ గా పని చేసి విశిష్ట సేవలు అందించారని తెలిపారు. రాజకీయాలలో స్వచ్ఛమైన వ్యక్తిగా గుర్తింపు పొందారని, రోశయ్య వర్ధంతి వేడుకలను అధికారికంగా నిర్వహించడం సంతోషంగా ఉందని తెలిపారు. మహనీయుల ఆశయాలను సాధించేందుకు ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యత నిర్వర్తించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మిలగిరిపేట గ్రామంలో ఏకగ్రీవ ఎన్నిక



**ప్రజాపక్షం /సదాశివపేట :** సదాశివపేట మండలంలోని మిలగిరి పేట గ్రామ పంచాయతీలో సర్పంచుగా కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి ఎండి షాబుద్దీన్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ డైరెక్టర్ చిరు. యూత్ కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు శ్రీకాంత్‌గౌడ్ కలిసి మిలిగిరి పేట సర్పంచ్ షాబుద్దీన్‌ను సన్మానించారు. ఈసందర్భంగా మార్కెట్ కమిటీ డైరెక్టర్ చిరు మాట్లాడుతూ ప్రజలు కాంగ్రెస్ పార్టీని ఆదరిస్తున్నారని సర్పంచును ఏకగ్రీవంగా ఎన్నుకోవడం ద్వారనే తెలిసిపోతుందన్నారు. టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి, టీజీఐసీ చైర్పర్సన్ నిర్మల జగ్గారెడ్డి సహకారంతో గ్రామాభివృద్ధి చేసుకోవచ్చని ఏకగ్రీవంగా ఎన్నుకున్న షాబుద్దీన్‌కు చిరు సూచించారు.

## దత్త జయంతి సందర్భంగా భిక్షాటన



**ప్రజాపక్షం /సదాశివపేట :** లోపలి కోట శ్రీ హనుమాన్ ఆలయ కమిటీ ఆద్వర్యంలో గురువారం నాడు దత్త జయంతి సందర్భంగా లోపలి కోట హనుమాన్ మందిరం నుండి బిక్షాటన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ అధ్యక్షులు నాగారం, శ్రీనివాస్ మాట్లాడుతూ లోపలి కోటలోని దుకాణాలు , ఇంటింటికి వెళ్లి భిక్షాటన కార్యక్రమం నిర్వహిచడం జరిగిందన్నారు. ఆ పరమశివుడి దత్తాత్రేయ రూపంలో వచ్చారని భావించి భక్తులు తమకు తోచినవి ధనం, దాన్య రూపంలో బిక్ష వేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో పూజారి చంద్రశేఖర్ ,పోలా నిర్మల మనోహర్, గాజుల అశోక్, మునిపల్లి రామకృష్ణ ,మద్యల రమేష్, నాగారం పెంటయ్య మునిపల్లి విశ్వనాథం , బిట్ల ప్రేమ్ కుమార్, పద్మ మల్లేశం ,పద్మ గణేష్, గున్నాల శివ , బాలరాజు పోల సతీష్ కుమార్ సోలాపురం , నవీన్ కుమార్, సోలాపురం శ్రావణ్ కుమార్, జిలేబి కన్నా రామ్ చరణ్, పాల్గొన్నారు.

## జోరందుకున్న నామినేషన్లు....



**ప్రజాపక్షం/శివ్వంపేట :** మండల కేంద్రమైన శివ్వంపేటలో స్థానిక ఎన్నికనామినేషన్లు రెండవ రోజుగురువారం జోరుగా జరిగాయి. ఉదయం 10.30 గంటల నుంచి ప్రారంభంకాగా మధ్యాహ్నం నుంచి మరింత జోరందుకున్నాయి. సాయంత్రం 5 గంటల అనంతరం అభ్యర్థులను పోలీసులు నిలిపివేశారు. అయినప్పటికి అభ్యర్థులు ఒక్కసారిగా కిక్కిరిసిరావడంతో పోలీసులు క్యాలైన్లు ఏర్పాటు చేసి క్యూ పద్ధతిఏర్పాటుచేశారు. ఉదయం నర్సాపూర్ ఆర్‌డిఓ మహిపాల్‌రెడ్డి నామినేషన్ సెంటర్‌ను పరిశీలించారు.

## ఏకగ్రీవ పంచాయతీల్లో ఉప సర్పంచ్ ఎన్నికలు

**ప్రజాపక్షం/పాపన్నపేట :** పాపన్నపేట మండలంలో తొలి విడత పంచాయతి ఎన్నికల్లో ఏకగ్రీవమైన ఆరు గ్రామ పంచాయతీల్లో గురువారం ఉప సర్పంచ్ ఎన్నికలు జరిగాయి. ఆయా ఎన్నికల అధికారులు ఏకగ్రీవ వార్డు మెంబర్లు, సర్పంచ్లను సమావేశ పరిచి నిబంధనలకు అనుగుణంగా ఉపసర్పంచ్ ఎన్నికలు నిర్వహించారు. యూసుఫ్‌పేట ఉప సర్పంచ్ బేగరి బాబు, లక్ష్మీనగర్ ఉప సర్పంచ్ గా విజయ చందర్, మల్లంపేట ఉప సర్పంచ్ శ్రీరాం ఉస్మాన్ గౌడ్, కందివల్లి ఉప సర్పంచ్ గా పెంటన్న అనిత, నామాపూర్ ఉప సర్పంచ్ రొడ్డ బాలరాజ్, అమ్రియాతండా ఉప సర్పంచ్ గా కోలా కంసీబాయి ఎన్నికయ్యారు.

# ఇన్ సర్వీస్ టీచర్లకు టెట్ మినహాయింపు కోరుతూ దేశ వ్యాప్త ఉద్యమం

## ఎస్‌టిఎఫ్ఐ జాతీయ ప్రధాన కార్యదర్శి చావ రవి

**ప్రజాపక్షం/ తొర్రూరు :** సర్వీసులో ఉన్న ఉపాధ్యాయులకు ఉపాధ్యాయ అర్హత పరీక్ష మినహాయింపు ఇవ్వాలని కోరుతూ స్కూల్ టీచర్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా(ఎస్టీఎఫ్ఐ) ఆధ్వర్యంలో దేశ వ్యాప్త ఉద్యమాన్ని నిర్వహిస్తున్నట్లు ఎస్‌టీఎఫ్ఐ జాతీయ ప్రధాన కార్యదర్శి చావ రవి తెలిపారు. గురువారం డివిజన్ కేంద్రంలోని టీఎస్ యూటీఎఫ్ కార్యాలయంలో ఎ.మురళీకృష్ణ అధ్యక్షతన జరిగిన మహబూబాబాద్ జిల్లా కమిటీ సమావేశంలో చావ రవి పాల్గొని మాట్లాడుతూ సుప్రీం కోర్టు తీర్పు వచ్చి రెండు నెలలు గడుస్తున్నా తీర్పుపై సమీక్ష కోసం కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకోలేదన్నారు. ఈ నెల 10న జాతీయ స్థాయిలో ఢిల్లీలో రౌండ్ టేండ్ సమావేశం, జనవరి 5న రాష్ట్ర, కేంద్రంలో ధర్నా, జనవరి 29న మార్చ్‌టు పార్లమెంట్ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సీనియర్ ఉపాధ్యాయుల ఉద్యోగులకు రక్షణ కల్పిస్తామనే భరోసా కూడా ఇవ్వడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్సీటీఈ నోటిఫికేషన్ ప్రకారమే 2010 ఆగస్టు 23కు ముందు నియామకం అయిన ఉపాధ్యాయులకు టెట్ అవసరం లేదని పేర్కొన్నందున గత 15 సంవత్సరాలుగా టెట్ వ్రాయాలనే ఆలోచన చేయలేదని, డీఎస్సీ పరీక్ష వ్రాసి ఉపాధ్యాయులుగా ఎంపికైన వారిని ఇప్పుడు అర్హత పరీక్ష వ్రాయాలనడం హాస్యాస్పదమన్నారు. సీనియర్ ఉపాధ్యాయుల ఉద్యోగాలకు రక్షణ కల్పించడంతో పాటు విద్యారంగంలో సంక్షోభాన్ని నివారించడానికి కేంద్ర ప్రభుత్వం తక్షణమే స్పందించి సీనియర్ టీచర్లకు టెట్ నుండి మినహాయింపునిస్తూ పార్లమెంట్ శీతాకాల సమావేశాల్లో చట్టం చేయాలని, జాతీయ విద్యా విధానాన్ని రద్దు చేయాలన్నారు. పాత పెన్షన్ విధానాన్ని పునరుద్దరించాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో ఉపాధ్యాయ, ఉద్యోగుల సమస్యల పరిష్కారం పట్ల రాష్ట్ర ప్రభుత్వ వైఖరి అభ్యంతరకరంగా ఉందన్నారు. అధికారంలోకి వచ్చి రెండేళ్లు పూర్త అవుతున్నా మేనిఫెస్టోలో ఉద్యోగులకు ఇచ్చిన హామీలను అమలు జరపడంలో ప్రభుత్వం విఫలమైందన్నారు. అనంతరం రాష్ట్ర కార్యదర్శి ఎస్.మల్లారెడ్డి మాట్లాడుతూ ఆదివారం మహబూబాబాద్ జిల్లాలో జరిగే జిల్లా కమిటీ విస్తృత సమావేశం విజయంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ యాకూబ్, జిల్లా ఉపాధ్యక్షులు నామ వెంకటేశ్వర్లు, కోశాధికారి నాగమల్లయ్య, కార్యదర్శులు వివేక్, భద్రు నాయక్, జనార్దనాచారి, హుస్సేన్, హరినాయక్, మంజుల తదితరులు పాల్గొన్నారు.

## కార్వాన్ ఎమ్మెల్యే సతీమణి సర్పంచ్‌కు పోటీ

**ప్రజాపక్షం/వెల్దుర్తి:**మెదక్ జిల్లా వెల్దుర్తి మండలం బస్వాపూర్ గ్రామపంచాయతీ సర్పంచ్ పదవికి హైదరాబాదులోని కార్వాన్ ఎంఐఎం ఎమ్మెల్యే కౌసర్ మోహినుద్దీన్ సతీమణి నజ్మా సుల్తానా గురువారం నామినేషన్ దాఖలు చేశారు ఆమె గతంలో హైదరాబాద్ జిహెచ్ఎంసి కార్పొరేటర్ గా రెండు సార్లు ఎన్నికయ్యారు. బస్వాపూర్ గ్రామం కార్వాన్ ఎమ్మెల్యే కౌసర్ మొయినుద్దీన్, సొంత గ్రామం కావడంతో ఆయన సతీమణి పోటీలో నిలవడంతో బస్వాపూర్ గ్రామ సర్పంచ్ మరియు వార్డు సభ్యుల పదవి ఏకగ్రీవం అవుతుందని గ్రామస్తులు తెలిపారు.

## జోరుగా సాగుతున్న ప్రచారాలు

**ప్రజాపక్షం/రేగోడ్:**గ్రామపంచాయతీ ఎన్నికల అభ్యర్థులకు గుర్తులు కేటాయించడంలో ప్రచారాలు వేడెక్కితున్నాయి పార్టీల మద్దతుదారులతో పోటాపోటీ ప్రచారాలు నిర్వహిస్తున్నారు కాంగ్రెస్ టిఆర్ఎస్ బిజెపి పార్టీలు అన్ని పంచాయతీల్లో పోటీ చేస్తుండగా బిజెపి నాలుగు పంచాయతీల్లో పోటీ చేస్తున్నాయి ఏది ఏమైనా గ్రామపంచాయతీ ఎన్నికల పోటాపోటీ ప్రచారాలు కొనసాగుతున్నాయి

## వ్యాధుల పట్ల జాగ్రత్తలు తీసుకోవాలి

**ప్రజాపక్షం/వాజేడు:**
చలికాలంలో ఆరోగ్య సమస్యలు వచ్చే అవకాశం ఉన్నందున గర్భవతులు, చిన్నపిల్లలు, వృద్ధులకు జాగ్రత్తలు తీసుకోవాలని మత శిశు సంచార వైద్యురాలు యోషిత గురువారం అన్నారు. వాజేడు మండలంలోని పేరూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో గల చెరుకూరు గ్రామంలో వైద్య శిబిరం ఏర్పాటు చేసి గర్భవతులను, బాలింతలను పరీక్షించారు. అలాగే చిన్నపిల్లలు వెచ్చదనం కోసం పొడి బట్టలు వెయ్యాలని తెలిపారు. రక్తహీనత ఉన్న వారిని గుర్తించి వారు తీసుకోవలసినవి అందుబాటులో ఉన్న బచ్చలకూర, పాలకూర, ఖర్జూరం, ఎండుద్రాక్ష, మునగకాయ, మునగ ఆకులు కలిపిన ఆహారం తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం రాజ్యలక్ష్మి, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

## జర్నలిస్టుల రిలే నిరాహార దీక్షలకు సంఘీభావం

**ప్రజాపక్షం/భూపాలపల్లి** :జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో 37 మంది జర్నలిస్టులకు గతంలో ఇచ్చిన ఇళ్ళ పట్టాలను తిరిగి వారికే ఇవ్వాలని చేపట్టిన రిలే నిరాహారదీక్షలకు మద్దతు తెలపడం జరిగిందని తెలంగాణ జాగృతి జిల్లా అధ్యక్షుడు మాద హరీష్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా తెలంగాణ జాగృతి జిల్లా అధ్యక్షుడు మాద హరీష్ రెడ్డి మాట్లాడుతూ..ప్రజా పాలన అని చెప్పుకున్న కాంగ్రెస్ ప్రభుత్వం సమాజం లో ఫోర్త్ ఎస్టేట్ గా పిలవబడే జర్నలిస్టులను ఈ విధంగా ఇబ్బంది పెట్టడం సరైంది కాదన్నారు. అధికారులకు ప్రజా ప్రతినిధులకు జర్నలిస్టులు రోడ్డెక్కుతుంటే కనపడడం లేదా అని ప్రశ్నించారు. తక్షణమే ఇళ్ళ స్థలాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. నాయకులు చీకటి గణేష్, నరేష్ నేత, పొక్కూరి శ్రీనాథ్, గాజుల అరుణ్, సందీప్ గౌడ్, ఆదిత్య, వినయ్ పటేల్, పాల్గొన్నారు.

# ఊపందుకున్న స్థానిక పోరు

**ప్రజాపక్షం/గూడూరు;** మొదటి విడత ఎన్నికల స్థానిక పోరు గ్రామాల్లో మొదలైంది.ఒకపక్క వరికోతలు జరుగుతుంటే మరోపక్క ఎన్నికల ప్రచార హోరు జోరుగా సాగుతుంది.దీంతో గ్రామంలో కూలీ పనులు చేసుకోనే వారికి చేతినిండా పని దొరికినట్లు అయ్యింది.మహబూబాబాద్ జిల్లా గూడూరు మండల కేంద్రంతో పాటు 40 గ్రామ పంచాయతీలకు మొదటి విడతలో ఈ నెల 11వ తేదీన ఎన్నికలు జరుగుతుండగా మూడో తేదీ బరిలో ఉన్న అభ్యర్థులు నిలిచారు.దీంతో సర్పంచ్‌లుగా ఉన్న అభ్యర్థులు వార్డుసభ్యులు తమ ప్రచారానికి నడుము కట్టి ముందు ప్రచారంలో కోనసాగుతున్నారు. ప్రధానంగా కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులు జోరుగా ప్రచార హోరులో ముందుండగా దానికి తగ్గట్టుగానే ప్రతిపక్షం టిఆర్ఎస్ తమ అభ్యర్థులను ప్రచారంలో ముందుకు తీసుకెళ్ళందుకు ప్రణాళికలు సిద్ధం చేసుకుంటున్నారు. కోన్నిచోట్ల టిఆర్ఎస్ బిజెపి పోత్తుతో ముందుకెళ్తుండగా కోన్నిచోట్ల ఒంటరిగానే బరిలో దిగుతుంది.అనే ప్రచారం గతంలో ఎన్నికల సమయంలో తరుచూ వినిపిస్తూండగా ఈసారి ఎంత పెద్ద ఎత్తున జరుగుతుందో గూడూరు మండల వ్యాప్తంగా ప్రధాన సమస్యగా ఉన్న కోతుల బెడద కుక్కల బెడద బరిలో ఉన్న నాయకులకు ఒక సవాలుగా ఉండగా దానిని ప్రచార అస్త్రాలుగా చేసుకోని ప్రచారం కోనసాగిస్తున్నారు.ఉదయం 6 గంటలకు ప్రచారం మొదలు పెడుతూ అభ్యర్థులు ఓటరు దేవుళ్లను ప్రసన్న చేసుకుంటున్నారు.

# కాంగ్రెస్ అభ్యర్థులు గెలిపించండి

## మండల పార్టీ అధ్యక్షుడు చిట్టె వెంకన్న



**ప్రజాపక్షం/గూడూరు;**కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలని పార్టీ గెలుపుకోసం కష్టపడే ప్రతి కార్యకర్తకు పార్టీలో సముచిత స్థానం ఇస్తామని గూడూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చిట్టె వెంకన్న ప్రజలకు విజ్ఞప్తి చేశారు. గురువారం మహబూబాబాద్ జిల్లా గూడూరు మండలంలోని బొల్లెపల్లి గూడూరు వివిద గ్రామంలో స్థానిక ఎన్నికల ప్రచారంలో ఆయన పాల్గోన్ని ఓటర్లను కలిసి ఓట్లను అభ్యర్థించారు. అనంతరం కార్యకర్తలు పార్టీ కోసం పనిచేస్తూ పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించేందుకు కృషి చేయాలని కోరారు.అనంతరం ప్రచారంలో పాల్గోన్ని మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో అధికారంలో ఉన్నన కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపిస్తే గూడూరు మండలం గ్రామపంచాయతీ మరింత అభివృద్ధి జరుగుతుందని అన్నారు. మానుకోట ఎమ్మెల్యే మురళీనాయక్ నాయకత్వంలో గూడూరు గ్రామపంచాయతీ కి నిధులు వెచ్చించి అనేక అభివృద్ధి పనులు చేయడం జరిగిందని మళ్ళీ సర్పంచ్‌గా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గెలిపోందితే మరింత అభివృద్ధి లొకి వెళుతుందని అన్నారు.గతంలో టిఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు అభివృద్ధికి నోచుకోని గూడూరు కాంగ్రెస్ పార్టీ అధికారంలోనికి వచ్చాక సంక్షేమ పథకాలను మండలానికి వర్తింప చేసేలా కృషి చేశారని అన్నారు. ప్రధానంగా సర్పంచ్ అభ్యర్థి గూడూరులో ప్రధాన సమస్యగా ఉన్న కోతులు బెడద నుండి పలుమార్లు ప్రజలకు విముక్తి ఇవ్వడం జరిగిందని ఆయన గుర్తుచేశారు.

# సర్పంచ్‌గా గెలిపించండి... అభివృద్ధి చేసి చూపిస్తాం

## రాంపూర్ అభ్యర్థిగా నెల్లిరాజు



**ప్రజాపక్షం/కొల్చారం:**స్థానిక సంస్థల ఎన్నికలలో భాగంగా రెండవ రోజు జోరుగా కొనసాగుతున్న నామినేషన్ల పర్వం రెండవ రోజు గురువారం మండల పరిధిలోని రాంపూర్ గ్రామానికి సర్పంచ్ గా ఆశీర్వదించి భారీ మెజార్టీతో గెలిపించాలని రాంపూర్ గ్రామాన్ని నర్సాపూర్ నియోజకవర్గం ఇంచార్జి ఆవుల రాజిరెడ్డి సహకారంతో అభివృద్ధి చేస్తానని కాంగ్రెస్ పార్టీ బలపరిచి అభ్యర్థి నెల్లి రాజు అన్నారు. మూడో విడత గ్రామ పంచాయతీ ఎన్నికలు జరగనున్న కొల్చారం మండలంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులతో భాజ భజంత్రీ లతో తరలి వచ్చి నామినేషన్ దాఖలు చేశారు. అలాగే అప్పాజీపల్లి గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా కాంగ్రెస్ పార్టీ బలపరిచిన నాయిని వెంకట్ గౌడ్ 8 మంది వార్డు సభ్యులతో కలిసి నామినేషన్ దాఖలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా పాలనలో కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అభివృద్ధి కి ప్రజలు పట్టం కడతారని అన్నారు. మాజీ ఎమ్మెల్యే చిలుమల మదన్ రెడ్డి నర్సాపూర్ నియోజకవర్గ ఇన్చార్జ్ ఆవుల రాజిరెడ్డి సహకారంతో గ్రామాన్ని అభివృద్ధి చేస్తానని అన్నారు. కిష్టాపూర్ గ్రామం నుండి నాగుల గారి ప్రవళిక కొల్చారం గ్రామం నుండి దేవన్న గారి శేఖర్ రంగంపేట నుండి గొండ కృష్ణ వివిధ గ్రామాల నుండి పలువురు అభ్యర్థులు నామినేషన్ దాఖలు చేశారు వారి వెంట మాజీ ప్రజా ప్రతినిధులుపార్టీ నాయకులుకార్యకర్తలు పాల్గొన్నా రు.

## ఎన్నికల నియమావళిని పాటించాలి

### జిల్లా ఎన్నికల ఫైనాన్షియల్ అబ్జర్వర్ రాకేష్



**ప్రజాపక్షం /హత్నూర :**హత్నూర మండలందౌల్తాబాద్ లోని ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్‌లో ఎన్నికల అభ్యర్థులకు ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లా, మండల అధికారులు మాట్లాడుతూ ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు ప్రతి ఒక్కరూ రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాలు పాటిస్తూ సర్పంచ్ వార్డు సభ్యులు తమ తమ ఖర్చులు (లావాదేవీలు) బ్యాంకు ఖాతాల ద్వారానే జరపాలన్నారు. అదేవిధంగా సర్పంచ్ అభ్యర్థి ఖర్చు రెండు లక్షల యాభై వేల కంటే ఎక్కువ కాకుండా చూసుకోవాలన్నారు. వార్డు సభ్యులు ముప్పై వేలు మిక్కో దని ప్రచారంలో అభ్యర్థులు ఓటర్లను ఏలాంటి ప్రలోభాలను గురి చేయొద్దన్నారు. ఒక వేళ ఓటర్లకు ప్రలోభాలకు గురి చేసినట్లు మా దృష్టికి వస్తే ఎన్నికల సంఘం నిబంధన ప్రకారం కేసులు నమోదు అవుతాయన్నారు. ఎన్నికల సంఘం ఆదేశాలు ప్రకారం ఇంకా రెండు సార్లు 6,8 తేదిలో అభ్యర్థులకు సమావేశం ఉంటుందని పోటీలో ఉన్న ప్రతి అభ్యర్థి సమావేశానికి హాజరై వారు ఇప్పటివరకు ఖర్చు చేసిన మొత్తాన్ని పత్రాల ద్వారా చూపించడం కంపల్సరీ అని ఒక వేళ సమావేశాలు హాజరు కాకుండా ఎన్నికల ఖర్చు చూపించకుండా ఉన్న అభ్యర్థి గెలిచిన ఓడిన లెక్కలు చూపనందున పదవి నుండి తొలగించడం జరుగుతుందని ఓడిన అభ్యర్థి లెక్కలు చూపనిచో మూడు సంవత్సరాల వరకు ఏలాంటి ఎన్నికలలో పాల్గొనే అవకాశాన్ని కోల్పోతారని అన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ పర్వీన్ షేక్, ఎంపిడిఓ శంకర్, డిప్యూటీ తహసీల్దార్ ,ఎన్నికల సిబ్బంది పాల్గొన్నారు.

## పంచాయతీ ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలి: ఎస్ఐ



**ప్రజాపక్షం/రఘునాథపల్లి:** మొదటి విడత జరిగే స్థానిక సంస్థల ఎన్నికలు ప్రశాంతమైన వాతావరణంలో జరిగేలా ప్రజలు సహకరించాలని ఎస్ఐ దూదిమెట్ల నరేష్ యాదవ్ అన్నారు. గురువారం మండలంలోని గిద్దబండ తండాను పోలీసులు సమస్యాత్మక ప్రాంతంగా గుర్తించి అక్కడి ప్రజలతో, వివిధ పార్టీల నాయకులతో ఎస్ఐ దూదిమెట్ల నరేష్ యాదవ్ మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ అమలులో ఉన్నందున ఎన్నికల కోడ్ నిబంధనలు అతిక్రమించిన వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకోబడతాయని హెచ్చరించారు. స్థానిక సంస్థల ఎన్నికలు సజావుగా జరిగేలా ప్రజలు సహకరించాలన్నారు. పోలీసుల అనుమతి లేకుండా ఎన్నికలకు సంబంధించి సభలు, సమావేశాలు నిర్వహించరాదని ఆయన తెలిపారు. ఎన్నికల నిబంధనలను అతిక్రమించి ఎవరైనా శాంతి భద్రతలకు విఘాతం కలిగించినట్లయితే అలాంటి వారిపై చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు.

## సాయిబాబా ఆలయంలో దత్త జయంతి వేడుకలు

### హాజరైన ఎమ్మెల్యే గండ్ర సత్తన్న



**ప్రజాపక్షం/గణపురం:**గణపురం మండల కేంద్రం లోని సాయిబాబా ఆలయంలో గురువారం దత్త జయంతి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు హాజరై ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆలయంలో . పొగళ్ల కరుణాకర్ రెడ్డి స్వప్న, కసిరెడ్డి సురేందర్ రెడ్డి రజిత, మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కసిరెడ్డి సుదర్శన్ రెడ్డి ప్రసున్న, కసిరెడ్డి వెంకటరమణారెడ్డి, సృజన, వేణుగోపాల్ రెడ్డి, సంధ్యారాణి, పాల్గొన్నారు.

## ఎన్నికల నియమావళిని ఉల్లంఘిస్తే కఠిన చర్యలు: సిఐ శ్రీధర్

**ప్రజాపక్షం/వేలేరు:**గ్రామపంచాయితీ సర్పం,చ్ ఎన్నికల నేపధ్యంలో ఎన్నికల నియమావళిని ఉల్లంగిస్తే కఠిన చర్యలు తప్పవని సిఐ శ్రీధర్ తెలిపారు.గురువారం హనుమకొండ జిల్లా వేలేరు మండలంలోని కన్నారం గ్రామపంచాయితీ కార్యాలయంలో జరుగుతున్న మూడవ విడుత ఎన్నికల నేపధ్యంలో నామినేషన్ కేంద్రాన్ని ఎస్సై ఎ సురేష్ ఆద్వర్యంలో సందర్శించి మాట్లాడారు.గ్రామపంచాయితీ సర్పంచ్ ఊడవ విడుత ఎన్నికల నేపధ్యంలో కన్నారం గ్రామంలోని నామినేషన్ కేంద్రాన్ని పరిశీలించారు మండలంలో ఎవ్వరైనా అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడినా వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోబడని తెలిపారు.కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఆడియో సిడి ఆవిష్కరణ



**ప్రజాపక్షం/ఖిలావరంగల్:**రాజ్ మ్యూజిక్ అకాడమీ సమర్పించిన ఓరుగల్లు ముద్దుబిడ్డ భక్తి పాటలను వరంగల్ మహానగర వర్ధమాన విదుశీమణి కాలూరి సమత సోమేశ్వరాచారి చరిత్ర ప్రసిద్దిగాంచిన శ్రీ భద్రకాలి అమ్మవారిపై రచించిన లలిత, జానపద, భక్తి గీతాలను ప్రముఖ గాయకుడు, సంగీత దర్శకుడు మహమ్మద్ అబ్దుల్ రజాక్‌చే స్వపరపరబడిన భక్తి గీతాల సిడిని భద్రకాళి దేవస్థాన, ధర్మకర్తల మండలి చైర్మన్, వ్యవస్థాపక ధర్మకర్త డాక్టర్ బి శివసుబ్రహ్మణ్యమ్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి విశిష్ట అతిథులుగా ఆలయ ధర్మకర్తలు ఓరుగంటి పూర్ణచందర్, అనంతుల శ్రీనివాసరావు, మోతుకూరి మయూరి రామేశ్వరరావు, నార్ల సుగుణ, గాంద్ర స్రవంతి, ప్రత్యేక ఆహ్వానితులుగా త్యాగరాజ శిష్యపరంపరలో ఆవర అవతారానికి చెందిన ప్రఖ్యాత సంగీత విద్వాంసులు, ఆగమ సామ్రాట్, బ్రహ్మ భద్రకాళి శేషు, దేవాలయ సిబ్బంది జి కాంతికుమార్, కె హరినాథ్‌లు పాల్గొన్నారు.

## గ్రామాలలో జోరుగా ప్రచారం



**ప్రజాపక్షం/గూడూరు;** మహబూబాబాద్ జిల్లా గూడూరు మండలంలోని 41 గ్రామాలలో కాంగ్రెస్ టిఆర్ఎస్ బిజెపి బలపరిచిన అభ్యర్థులు గురువారం జోరుగా ప్రచారం నిర్వహించారు.బుధవారం విత్ డ్రా మాలు పూర్తికాగానే మిగిలిన అభ్యర్తులకు గుర్తులు కేటాయించడంతో గురువారం అభ్యర్థులు తమ ప్రచారాలను సాగించారు. మండలంలోని తేజావత్ రామ్‌సింగ్‌తండాలో టిఆర్ఎస్ బలపర్చిన అభ్యర్థి భూక్య జ్యోతి రవినాయక్ అభ్యర్థులను తమకు ఓటు వ్వాయాలని అభ్యర్థుస్తూ జోరుగా ప్రచారం నిర్వహించారు.కాంగ్రెస్ బలపరించిన అభ్యర్థి బోడ సరోజ బోజ్య్య ఓటర్లును ప్రసన్నం కోసం ఇంటింటికి తిరుగుతూ ఓట్లు అభ్యసించారు.మండలం కేంద్రంలో మిత్రపక్షాలు బలపరిచిన అభ్యర్థి నూనవత్ రమేష్ నాయక్ కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి వాంగుడోత్ సునిత కొమ్మాలునాయక్ ఇంటింటికి తిరుగుతూ తమను తమను గెలిపిస్తే గ్రామ అభివృద్ది కోసం కృషి చేస్తామని అన్ని వేళాలా మీకు అందుబాటులో ఉంటామని హామీలుస్తూగల్లిగల్లితిరుగూతూఓట్లను అభ్యసిస్తున్నా రు.

## గ్రామ అభివృద్ధి లక్ష్యం

### గణపురం కాంగ్రెస్ సర్పంచ్ అభ్యర్థి కటుకూరి రాధిక శ్రీనివాస్



**ప్రజాపక్షం/గణపురం:**గణపురం మండల వ్యాప్తంగా గ్రామపంచాయతీ ఎన్నికల ప్రచారానికి సంబంధించి రెండో రోజు కావడంతో గణపురం మండల కేంద్రమైన గ్రామపంచాయతీ సర్పంచ్ అభ్యర్థి కటుకూరి రాధిక శ్రీనివాస్ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా పంచాయతీ ఎన్నికల్లో గెలిపించి గ్రామ సర్పంచ్ గా తనను అవకాశం ఇవ్వాలని ఘనపురం గ్రామ పంచాయతీ ఓటర్లను కటుకూరి రాధిక అభ్యర్థించారు. ఈ సందర్భంగా కటుకూరి రాధిక శ్రీనివాస్ మాట్లాడుతూ గణపురం మండలంలోని అతి పెద్ద గ్రామపంచాయతీ అని తమను గణపురం సర్పంచ్ అభ్యర్థిగా ప్రజలు ఆశీర్వదించి గెలిపిస్తే మండల కేంద్రాన్ని అన్ని వర్గాల ప్రజలను కలుపుకుపోయి అభివృద్ధి చేసి ముందుకు తీసుకెళ్తానని తెలిపారు. ఇంతకు ముందు తమ కుటుంబం రాజకీయాల్లో ఉన్నామని గ్రామం తో పాటు మండల వ్యాప్తంగా అనేక సేవా కార్యక్రమాలు చేశామని ఆపదలో ఉన్న అనేక మందిని ఆదుకున్నామని తమకు తోచిన సహాయ సహకారాలు అందించామని ఈ సందర్భంగా గుర్తు చేశారు. పదవులు ఉన్న లేకున్నా గణపురం గ్రామంలో అనేక సేవా కార్యక్రమాలు ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ఆధ్వర్యంలో నిర్వహించామని అన్నారు.

## పోస్టల్ బ్యాలెట్‌ల జారీపై సమగ్ర అవగాహన

### జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ



**ప్రజాపక్షం/భూపాలపల్లి :**పోస్టల్ బ్యాలెట్ల జారీపై సమగ్రమైన అవగహన కలిగి ఉండాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. గురువారం ఐడిఓసి కార్యాలయంలో అన్ని విభాగాల నోడల్ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జిల్లాలో గ్రామ పంచాయతీ ఎన్నికల మొదటి దశకు ఈ నెల 11వ తేదీన పోలింగ్ జరగనున్న నేపథ్యంలో విధులు నిర్వహించే సిబ్బంది పోస్టల్ బ్యాలెట్ల కు జారీ, పంపిణీ ప్రక్రియలో రాష్ట్ర ఎన్నికల సంఘం మార్గదర్శకాలు పాటించాలన్నారు. మొదటి దశలో గ గణపురం, రేగొండ, కొత్తపల్లి గోరి, మొగుళ్ళపల్లి మండలాలలో ఎన్నికల నిర్వహణలో ఎలాంటి చిన్న పొరపాటుకు అవకాశం ఇవ్వకుండా ఎన్నికల విధులు నిర్వహించే సిబ్బందికి పోస్టల్ బ్యాలెట్‌ల పంపిణీని ఎలాంటి.పొరపాటుకు తావులేకుండా నిర్వహించాలని సూచించారు. మొదటి విడత జరుగనున్న పోలింగ్ లో వెబ్ కాస్టింగ్ 38, మైక్రో అబ్జర్వర్లు 36 విధులు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, పోస్టల్ బాలెట్ నోడల్ అధికారి ఇందిర, అన్ని విభాగాల నోడల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## నాడు సర్పంచ్ పదవిలో సతులు.. నేడు స్థానిక పోరులో పతులు

### ఆసక్తికరంగా మారిన కాళేశ్వరం సర్పంచ్ ఎన్నికలు

**ప్రజాపక్షం/కాళేశ్వరం:**జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో ప్రముఖ పుణ్యక్షేత్రమైన కాళేశ్వరం గ్రామ పంచాయతీ సర్పంచ్ పదవుల్లో నాడు సతులు కొలవుదీరగా నేడు జరిగే ఎన్నికల పోరులో పతులు సై అంటూ పోటీ పడుతున్నారు. గత 2014లో కాళేశ్వరం సర్పంచ్ స్థానం బిసి మహిళ రిజర్వేషన్ కావడంతో అప్పటి ఎన్నికల్లో మహిళా అభ్యర్థి మేంగని మాధవి గెలుపొంది సర్పంచ్ పదవిలో కొనసాగగా 2019లో జరిగిన సర్పంచ్ స్థానం తిరిగి బిసి మహిళకు రిజర్వేషన్ కొనసాగించగా అప్పటీ ఎన్నికల్లో వెన్నపురెడ్డి వసంత సర్పంచ్ పీఠాన్ని కైవసం చేసుకుంది.తాజాగా సర్పంచ్ స్థానం బిసి జనరల్ రిజర్వేషన్ ఖరారు కావడంతో గతంలో ఐదేళ్ల పాటు సర్పంచ్ గా సేవలు అందించిన మాజీ సర్పంచ్ మాధవి భర్త మేంగాని అశోక్, తాజా మాజీ సర్పంచ్ వసంత భర్త వెన్నపురెడ్డి మోహన్ రెడ్డి స్థానిక ఎన్నికల్లో పోటాపోటీగా తలపడేందుకు సిద్ధపడ్డారు. మాజీ మహిళా సర్పంచుల భర్తలు కాళేశ్వరం సర్పంచ్ పీఠం కైవసం చేసుకునేందుకు ఇరువురు అభ్యర్థులు పోటాపోటీగా పోటీలో తలపడటం పట్ల స్థానికంగా ఆసక్తికరంగా మారింది.

## సైబర్ క్రైమ్ అవేర్‌నెస్ కార్యక్రమంలో పాల్గొన్న డిసిపి



**ప్రజాపక్షం/కొడకండ్ల:** మండల కేంద్రంలోని టిజిఆర్ఎస్ జెసిలో సైబర్ క్రైమ్ అవేర్‌నెస్, సైబర్ ఫ్రాడ్ కా ఫుల్ స్టాఫ్ ఇనిషియేటివ్ ప్రోగ్రాంలో భాగంగాడిసిపి రాజమహేంద్ర నాయక్ ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థినులకు సైబర్ క్రైమ్ గురించి అవగాహన కల్పించారు. సందర్భంగా డిసిపివిద్యార్థినులకు డిజిటల్ అరెస్ట్, ఎపికే ఫైల్స్, సోషల్ మీడియా ఫ్రాడ్స్, నేరాల గురించి వారికి అవగాహన కల్పించడం జరిగింది. విద్యార్థినులకు గుడ్ టచ్, బ్యాడ్ టచ్ గురించి వివరించడంతోపాటు విద్యార్థినులు చదువపై శ్రద్ధ వహించాలన్నారు. అనంతరం వారికి పెన్నులు, బుక్స్ బహుమతులుగా అందించారు. ఈ కార్యక్రమంలో వర్ధన్నపేట ఎసిపినర్సయ్య, పాలకుర్తిసిఐ జానకీ రామ్ రెడ్డి, కొడకండ్ల ఎస్ఐ రాజు పాల్గొన్నారు.

## నామినేషన్ కేంద్రాలు తనిఖీ చేసిన డిసిపి

**ప్రజాపక్షం/దేవరుప్పుల:** స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో మండలంలో ఎన్నికల సందడి మొదలైంది. మండల కేంద్రంలో ఏర్పాటుచేసిన నామినేషన్ల స్వీకరణ కేంద్రాన్ని డిసిపి రాజమహేంద్ర నాయక్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన నామినేషన్ల ప్రక్రియ సజావుగా సాగేందుకు తీసుకున్న భద్రతా చర్యలను, బందోబసు ఏర్పాట్లను క్షుణ్ణంగా పరిశీలించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా పటిష్ట చర్యలు చేపట్టాలని సిబ్బందికి సూచించారు. డిసిపి వెంట ఎసిపి అంజటి నర్సయ్య, సిఐ జానకీ రామ్ రెడ్డి, ఎస్ఐ సృజన్‌కుమార్, ఎన్నికల రిటర్నింగ్ అధికారులు, ఇతర సిబ్బంది ఉన్నారు.

## బిఆర్ఎస్‌లో చేరిన కాంగ్రెస్ నాయకులు

**ప్రజాపక్షం/దేవరుప్పుల:** స్థానిక సంస్థల ఎన్నికల వేళ బిఆర్ఎస్ పార్టీలో చేరికలు జోరుగా సాగుతున్నాయి. అందులో భాగంగానే మండలంలోని ధర్మాపురం గ్రామంలో మాజీ ఎర్రబెల్లి దయాకర్‌రావు ఆదేశాల మేరకు బిఆర్ఎస్ గ్రామ పార్టీ అధ్యక్షుడు కన్నెబోయిన దేవరాజు ఆధ్వర్యంలో మండల పార్టి అధ్యక్షుడు తీగల దయాకర్ సమక్షంలో పిట్టల రాములు, దౌపాటి వెంకన్న కాంగ్రెస్ పార్టీని వీడి బిఆర్ఎస్ పార్టీలో చేరారు. వారికి బిఆర్ఎస్ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో గ్రామ బిఆర్ఎస్ నాయకులు, యూత్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## సర్పంచ్‌గా గెలిపిస్తే గ్రామాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తా



**ప్రజాపక్షం/బచ్చన్నపేట:** సర్పంచ్‌గా గెలిపిస్తే గ్రామాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తానని కొన్నె గ్రామ సర్పంచ్ అభ్యర్థి, బిఆర్ఎస్ సీనియర్ నాయకురాలు కోడూరు స్వర్ణలత శివకుమార్ గౌడ్ అన్నారు. గురువారం ఆమె మాట్లాడుతూ ప్రజాసేవ కోసం నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండి, ప్రతి కుటుంబ ఆపదలో మీకు అండగా కొనసాగామని, గ్రామ ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. ప్రజలకు ఎలాంటి సహాయం చేయడానికి సిద్ధంగా ఉన్నామని, గత కొంతకాలంగా గ్రామంలో ఎవరికి ఎలాంటి సహాయంకావాలన్నా ముందుండి చేశామన్నారు. దురదృష్టవశాత్తు మృతి చెందిన కుటుంబాలకు అండగా, వయోవృద్ధులకు చేతి కర్రలను అందించడం, ప్రతి ఇంటా సుజల వాటర్ క్యాన్ల రూపంలో ఎల్లవేళలా గ్రామంలో సేవలు అందిస్తున్నామన్నారు. గ్రామానికి సర్పంచ్‌గా గెలిచి గ్రామాభివృద్ధి లక్ష్యంగా పనిచేసి గ్రామ రూపురేఖలు మార్చే అవకాశం ఇవ్వాలని గ్రామ ప్రజలను స్వర్ణలత కోరారు.

## కాంగ్రెస్‌లో చేరిన మాజీ సర్పంచ్



ప్రజాపక్షం/వాజేడు:ములుగు జిల్లా వాజేడు మండల పరిధిలోని పేరూరు మాజీ సర్పంచ్ యాలం సరస్వతి టిఆర్ఎస్ పార్టీని వీడి కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దంతులూరి విశ్వనాథ ప్రసాద్ రాజు, కాకర్లపూడి కళ్యాణ్ బాబు ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో గురువారం ఆమెతోపాటు 20 కుటుంబాలు చేరారు. కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్న పేరూరు మాజీ సర్పంచ్ యాలం సరస్వతి కి దంతులూరి విశ్వనాథ ప్రసాద్ రాజు కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీలో చేరిన సరస్వతి కుటుంబానికి అన్నివేళల కాంగ్రెస్ పార్టీ అండదండలుగా నిలుస్తుందని పేరూరు పంచాయతీ కాంగ్రెస్ కార్యకర్తలు కలిసి మెలిసి అందరిని కలుపుకొని పోయి పంచాయతీ ఎన్నికల్లో విజయం సాధించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు బొల్లె వెంకన్న, నల్లగా రమేష్, కుర్సం కృష్ణమూర్తి, ఆనందరావు బొల్లె, నరేష్,గార రాంబాబు, తోటపల్లి ఎల్లయ్య, కోరం పగిడయ్య, అరికిల్ల రఘుపతి, అరికెల చిన్న సమ్మయ్య, తల్లడి శ్రీకాంత్, నవీన్ యాదవ్ ఎర్రావుల నరేష్, తూనూరు జయస్ తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా దత్తాత్రేయ జయంతి

ప్రజాపక్షం/రేగోడ్:పెద్ద శంకరంపేట మండలం గొట్టి ముక్కుల శివారులో శ్రీ దత్తాత్రేయ స్వామి ఆలయంలో గురువారం శ్రీ దత్తాత్రేయ స్వామి జయంతి ఉత్సవాలు వైభవంగా జరిగాయి వ్యవస్థాపకులు నారాయణ మహారాజ్ ను పలువురు సన్మానించారు ఈ సందర్భంగా నారాయణ మహారాజ్ మాట్లాడుతూ21 సంవత్సరాలుగా శ్రీ దత్తాత్రేయ స్వామి జయంతి వేడుకలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు దత్తాత్రేయ వేడుకల్లో పెద్ద శంకరం పేట రేగోడ్ అల్లాదుర్గం మండలల అధిక సంఖ్యలో పాల్గొంటున్నారు

## అమ్మవారికి మహామంత్ర హవనము



ప్రజాపక్షం/శివ్వంపేట : శ్రీబగలాముఖి శక్తిపీఠంలో పౌర్ణమి పర్వదినం సందర్భంగా గురువారం అమ్మవారిఉపాసకులు శాస్త్రుల వెంకటేశ్వర శర్మ ఆధ్వర్యంలో బగలాముఖిఅమ్మవారికి ప్రత్యేక పూజలుచేశారు. ప్రధానఅర్చకులు కమలేశ్ పండిత్ చేతులమీదుగా అమ్మవారికి పసుపుతో హరిద్రార్చన చేసిప్రత్యేక పూజలు చేశారు. శక్తి పీఠం ప్రాంగణంలో అమ్మవారికిమహామంత్ర హావనము అత్యంతవైభవంగా నిర్వహించి హావనభస్వము పాటుఅమ్మవారితీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈకార్యక్రమంలో స్థలదాతలు పబ్బరమేశ్ గుప్తా, మాజీ జెడ్‌పిటిసి పబ్బ మహేశ్‌గుప్తా , భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# రేగొండలో మద్యం షాపుల దందా

### పేరుకు 3 షాపులు నడిచేది ఒక్కటే

### ఎక్స్ సైజ్ అధికారుల చొరవతో సిండికేట్

ప్రజాపక్షం/రేగొండ :జయశంకర్ భూపాలపల్లి జిల్లా రేగొండ మండలం లో మద్యం షాపుల దందా మళ్ళీ మొదలయింది. రేగొండ మండలానికి మూడు వైన్ షాపులు వచ్చాయి. కానీ ఒక్క షాపు మాత్రమే ఓల్ సేల్ గా కొనసాగుతుంది. మిగతా రెండు షాపులు మాత్రం రిటైల్ అమ్మకాలకు ఉంటాయి. ఎందుకంటే ఈ రెండు షాపులు మండలం లోని బెల్టు షాపుల కు మద్యం సప్లై చేస్తారు. తద్వారా వచ్చే సొమ్ము ఎక్కువ కాబట్టి ఆ రెండు షాపుల కె ఎక్కువ గిరాకీ. ఈ తంతు గత 6, 7 ఏండ్ల ఎక్స్ సైజ్ అధికారుల చొరవ తో జరుగుతుంది. ఈ సవత్సరం డిసెంబర్ ఒకటవ తేదీన ఓపెన్ అయినా మద్యం షాపులు ఒక్కటి (సిండికెట్) గా కాకుండ ఎవరికి వారే అమ్ముకోవడానికి సిద్దపడ్డారు. కానీ ఎక్స్ సైజ్ అధికారులు మూడు షాపుల ఓనర్ల తో ప్రత్యేక బేటీ అయి వారి నీ సిండికెట్ గా మార్చారు. దీంతో ఒక్కటి ఓల్ సేల్ గా రెండు రిటైల్ గా మారాయి ఇలా చేయడం వలన ఎవరికీ లాభం ఉంటుందో ఊహించగలం మండలం లో 100 కు పైగా బెల్టు షాపులు ఈ రెండు రిటైల్ షాపులను నమ్ముకొని దందా చేస్తున్నాయి. మద్యం షాపుల వారు బెల్టు షాపులకు క్వార్టర్ సీసా పై ఎంఆర్పి ధర కంటే 20 రూపాయలు ఎక్కువ తీసుకొని గ్రామాలకు తమ సొంత ట్రాన్స్ పోర్ట్ ద్వారా సప్లై చేస్తారు. బెల్టు షాపు వారు క్వార్టర్ సీసా పై మరో 20 రూపాయలు ఎక్కువ చేసి అమ్ముతారు. దీంతో ఒక్క క్వార్టర్ పై ఎంఆర్పి ధర కంటే 40 రూపాయలు ఎక్కువ అవుతుంది. ఇదంతా సామాన్య మానవుల పై పడుతుంది రోజంతా కూలికి వెళితే 500 వస్తే అందులో 75 మద్యనికే ఖర్చు చేస్తున్నారు. ఇదంతా ప్రభుత్వాలకు ఎప్పుడు అర్థం అవుతుందో అని ప్రజలు వాపోతున్నారు. ఇప్పటి కైనా సంబంధిత అధికారులు చొరవ తీసుకొని గ్రామాల్లో బెల్టు షాపులను రద్దు చేసి మూడుకు మూడు షాపులను ఓల్ సేల్ షాపులుగా ఉండాలని ప్రజలు కోరుతున్నారు.

# ఘనంగా న్యాయవాద దినోత్సవం




ప్రజాపక్షం/వరంగల్ లీగల్ : భారతదేశపు మొదటి రాష్ట్రపతి, న్యాయవాది బాబు రాజేంద్రప్రసాద్ జయంతి, న్యాయవాద దినోత్సవం సందర్భంగా వరంగల్ బార్ అసోసియేషన్ అంబేద్కర్ హాలులో బాబు రాజేంద్రప్రసాద్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించి మాట్లాడారు. రాజేంద్రప్రసాద్ గురించి పలువురు న్యాయవాదులు మాట్లాడారు. ఈ కార్యక్రమానికి వరంగల్ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు వలుస సుధీర్ అధ్యక్షత వహించగా జనరల్ సెక్రటరీ డి. రమాకాంత్, జాయింట్ సెక్రటరీ ముసిపట్ల శ్రీధర్ గౌడ్, లేడీ జాయింట్ సెక్రటరీ రేవూరి శశిరేఖ, కోశాధికారి సిరుమళ్ల అరుణ, సీనియర్ ఇ.సి మెంబర్లు ఇజ్జగిరి సురేష్, మర్రి రాజు, న్యాయవాది ఐత ప్రసాద్, తెలంగాణ రాష్ట్ర బార్ కౌన్సిల్ సభ్యులు దుస్సా జనార్ధన్, మహిళా న్యాయవాదులు కవిత, శ్రీలత, శృతి, స్వర్ణ, అనిత, వీణ, జయశ్రీ, చాముండేశ్వరి, సింధూజ, సంధ్య, రేఖ, శ్రీవాణి తదితరులు పాల్గొన్నారు. న్యాయవాదులు కోటేశ్వరరావు, రామగోని నరసింహారావు, దయాన్ శ్రీనివాస్, గంజి గణేష్, తాళ్లూరి దిలీప్, విజయ్ కుమార్ తదితర న్యాయవాదులు అధిక సంఖ్యలో పాల్గొని న్యాయవాద దినోత్సవం కార్యక్రమాన్ని విజయవంతం చేసారు.

# పిడిఎస్‌యు రాష్ట్ర 23వ మహాసభలు వాయిదా




ప్రజాపక్షం/కెయు క్యాంపస్ : డిసెంబర్ 10, 11, 12 తేదీలలో వరంగల్ నగరంలో నిర్వహించవలసిన ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పీ.డీ.ఎస్.యు) తెలంగాణ రాష్ట్ర 23వ మహాసభలను తెలంగాణ రాష్ట్రంలో వచ్చిన స్థానిక సంస్థల ఎన్నికల నోటిఫికేషన్ కారణంగా 2026 జనవరి 5,6,7 తేదీలకు వాయిదా వేస్తున్నట్లు సంస్థ రాష్ట్ర అధ్యక్షుడు ఎస్.వి.శ్రీకాంత్, ప్రధాన కార్యదర్శి పొడపంగి నాగరాజు వరంగల్ ప్రెస్ క్లబ్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికల మూలంగా డిసెంబర్ 10, 11, 12 తేదీలలో నిర్వహించవలసిన రాష్ట్ర మహాసభల నిర్వహణ ఇబ్బంది అవుతున్నదనీ కాబట్టి ఈ ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని రాష్ట్ర మహాసభలను జనవరి 5 ,6, 7 తేదీలకు వాయిదా వేస్తున్నట్లు ప్రకటించారు. ఇట్టి విషయాన్ని రాష్ట్రంలో ఉన్న విద్యార్థులు, ప్రగతిశీల వాదులు, విద్య అభిమానులు గమనించవలసిందిగా విజ్ఞప్తి చేశారు . పీ.డీ.ఎస్.యు ఉమ్మడి వరంగ ల్ జిల్లా అధ్యక్షులు గుర్రం అజయ్,ప్రధాన కార్యదర్శి మర్రి మహేష్, రాష్ట్ర 23వ మహాసభల ఆహ్వాన సం ఘం నాయకులు రాచర్ల బాలరాజు, పీడీఎస్‌యు జి ల్లా నాయకులు సంపత్ కుమార్ తదితరులు పాల్గొన్నా రు.

# సంక్షేమంపై కాంగ్రెస్‌కు పట్టింపు లేదు

### మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి



ప్రజాపక్షం/హనుమకొండ టౌన్ : ప్రజా సంక్షేమం, అభివృద్ధి విషయంలో కాంగ్రెస్‌కు సోయిలేదని, అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ప్రజలు, రైతులకు ఎలాంటి మేలు జరగలేదని బిఆర్ఎస్ నేత, పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి విమర్శించారు.గురువారం హనుమకొండలోని వారి నివాసంలో బిఆర్ఎస్ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి గెలుపుకోసం కృషిచేస్తామని ఆత్మకూరు మండలం నీరుకుల్ల గ్రామ గౌడ సంఘం నాయకులు గులాబీ సైన్యంలో చేరారు.వారికి మాజీ ఎమ్మెల్యే కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా చల్లా ధర్మారెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ దొంగ హామీలతో ప్రజలను మోసం చేసి అధికారంలోకి వచ్చిందని విమర్శించారు. ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలన్నింటినీ అమలు చేయాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ దొంగ మాటలను ప్రజలు గమనిస్తున్నారని, సరైన సమయంలో తగిన బుద్ధి చెబుతారని హెచ్చరించారు.బీఆర్ఎస్‌తోనే అభివద్ధి, సంక్షేమం సాధ్యమని స్పష్టం చేశారు.పార్టీలో చేరిన వారిలో తడక శ్రీనివాస్,తాటికొండ శోభన్,పెరుమాండ్ల మల్లికార్జున్,గోపగాని రమేష్,పెరుమాండ్ల జనార్దన్,తాటికొండ ప్రభాకర్,నవీన్,గీసబోయిన రఘు,గోపి,తాటికొండ నారాయణ,తడక సదయ్య,పెరుమాండ్ల అలేన్దం, కి శోరె ,దుప్పటి మురళి,పైడిపల్లి సాంబయ్య,తడక ఈరస్వామిలతో పాటు పలువురు చేరారు. ఈ కార్యక్రమంలో మండల,గ్రామ బిఆర్ఎస్ నాయకులు,కార్యకర్తలు, యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కాళేశ్వరం నామినేషన్ కేంద్రంలో జోరుగా నామినేషన్ల ప్రక్రియ

ప్రజాపక్షం/కాళేశ్వరం:జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాళేశ్వరంలో మూడవ విడత నామినేషన్ ప్రక్రియలో భాగంగా కాళేశ్వరం గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన నామినేషన్ కేంద్రంలో గురువారం సర్పంచ్, వార్డు మెంబర్ అభ్యర్థుల నామినేషన్ దాఖలు ప్రక్రియ జోరుగా సాగింది. కాళేశ్వరం క్లస్టర్ పరిధిలో గల కాళేశ్వరం, మెట్ పల్లి, ఎడపల్లి, కుదురుపల్లి గ్రామ పంచాయతీల అభ్యర్థులు భారీగా నామినేషన్లు వేశారు. కాళేశ్వరం గ్రామ పంచాయతీ సర్పంచ్ పోటీకి ఎనిమిది మంది అభ్యర్థులు,మెట్ పల్లి, ఎడపల్లి గ్రామ పంచాయతీల నుండి ఒక్కొక్కరు చొప్పున,కుదురుపల్లి గ్రామ పంచాయతీ నుండి నలుగురు అభ్యర్థులు నామినేషన్ వేశారు. కాళేశ్వరం పంచాయతీ వార్డులకు 21,మెట్ పల్లి, ఎడపల్లి పంచాయతీ వార్డులకు ఆరు చొప్పున, కుదురుపల్లి వార్డులకు 5 గురు అభ్యర్థులు నామినేషన్లు వేశారు. నామినేషన్లు వేసేందుకు గురువారం ముహూర్తం అనుకూలంగా ఉండటంతో సర్పంచ్, వార్డు స్థానాలకు పోటాపోటీగా అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేశారు.

## ఎమ్మెల్యే గండ్రను కలిసిన సర్పంచ్ వార్డు సభ్యులు



ప్రజాపక్షం/గణపురం:భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ను గురువారం బుద్ధారంలో ఏకగ్రీవంగా ఎన్నికైన సర్పంచ్, 12 మంది వార్డు సభ్యులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు, సొంత గ్రామంలో ఏకగ్రీవంగా ఎన్నిక కావడంపై ఎమ్మెల్యే వారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ విడిదినేని శ్రీలత అశోక్, వార్డు సభ్యులు బుస్స రామచంద్రమూర్తి, కొవ్వూరి సప్న, అచ్చునూరి రజిత, మాల భద్రయ్య, మల్లెబోయిన రజనీకాంత్, గడ్డం శోభ, ఊరడి మురళి, ల్యాదల్ల బిక్షపతి, చేగొం డ భాగ్యలక్ష్మి, కొంతం రమ, మారబోయిన ఐలయ్య, కొమరాజు భద్రయ్య లు ఉన్నారు.

## బిఆర్ఎస్ నుండి మాజీ సర్పంచ్ ఓదాకర్ సస్పెన్షన్

ప్రజాపక్షం/గణపురం:బిఆర్ఎస్ పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్న సీతారాంపూర్ గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ గంధం ఓదాకర్, గంధం విజేందర్,పెరుమండ్ల రాజయ్య లను మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణా రెడ్డి ఆదేశాల మేరకుబిఆర్ఎస్‌పార్టీ నుండి సస్పెండ్ చేస్తున్నట్లు మండల పార్టీ అధ్యక్షుడు మోతె కర్ణాకర్ తెలిపారు. గురువారం వారు స్థానిక నాయకులతో కలిసి విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికల్లో భాగంగా సీతారాంపూర్ గ్రామ సర్పంచ్ ఎన్నికల్లో పార్టీ బలపరిచిన అభ్యర్థికి కాకుండా వ్యతిరేకంగా పనిచేస్తున్నట్లు,పార్టీ క్రమశిక్షణ ఉల్లంఘించినందున సస్పెండ్ చేస్తున్నట్లు వారు వివరించారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పోలుసాని లక్ష్మీనరసింహారావు,మాజీ ఎంపిటిసిమంద అశోక్ రెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షుడు వైనాల వెంకటేష్, మాజీ సర్పంచ్ రామంచ భద్రయ్య, ధరంసోత్ రమేష్, ఈర్ల సారయ్య, బొబ్బల సాంబయ్య,శివరాత్రి గణేష్,ఎగ్గటి దేవేందర్, బిఆర్ఎస్‌పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి తోట రాకేష్ , వార్డు సభ్యుల అభ్యర్థులు తదితరులు పాల్గొన్నారు.

## సాయిబాబా మందిరంలో దత్తాత్రేయ జయంతి

ప్రజాపక్షం/హనుమకొండ టౌన్ : దత్తాత్రేయ జయంతి పర్వదినాన్ని గురువారం హనుమకొండ సాయిబాబా మందిరంలో భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఉదయం నుండే భక్తుడు తండోపతండాలుగా ప్రత్యేక పూజా కార్యక్రమాలలో పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. పూజార్లు కిషోర్ శర్మ, మణిశర్మ, చందులు మహాన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకం నిర్వహించి నూతన వస్త్రాలతో దత్తాత్రేయ స్వామిని, సాయినాథుని అంగరంగంగా వైభవంగా అలంకరించారు. మధ్యాహ్న హారతి అనంతరం విచ్చేసిన భక్తులకు మహా అన్న ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు మందిర చైర్మన్ బతుకు మల్లీ హరగోపాల్, ధర్మకర్తలు నిమ్మల శ్రీనివాస్, రాకం సదానందం, వెయ్యిగండ్ల రమేష్ తదితరులు కార్యక్రమాలను పర్యవేక్షించగా మందిర సిబ్బంది భక్తులకు అసౌకర్యం కలగకుండా విస్తృత ఏర్పాట్లు చేశారు.